

ఖమ్మం నగరం వడ్డెర కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల



చర్ల మండలం చింతగుప్ప పాఠశాలలో వర్షం వస్తే వరదే



కొత్తగూడెం రైటర్ బస్తీలో ప్రాథమికోన్నత పాఠశాలలో నేలమట్టమైన ప్రహరీ

బడులకు వేళాయే.. సమస్యలు తొలగవాయే!

- ఈ ఏడాదీ ప్రభుత్వ విద్యార్థులకు అవస్థలు తప్పనట్టే..
- మరమ్మతులు, ఆధునికీకరణ పనులు ఎక్కడివక్కడే..
- అసౌకర్యాల మధ్యే ఉమ్మడి జిల్లాలోని పలు సర్కారు పాఠశాలలు

7

ఏటా అవే సమస్యలు.. అవే అసౌకర్యాలు.. సర్కారు విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తున్నా మారని తీరు. శిథిల భవనాలు.. వానొస్తే చెరువులను తలపించే ప్రాంగణాలు.. తలుపుల్లేని గదులు.. రెక్కలు ఊడిపోయిన కిటికీలు.. అధ్వానమైన పరిసరాలు.. కంపుకొట్టే మరుగుదొడ్లు.. ఇదీ ఉమ్మడి జిల్లాలోని మెజారిటీ ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి. ఈ నెల 12న కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుండగా.. ఈ ఏడాదీ విద్యార్థులకు అవస్థలు తప్పనట్టేనన్న సూచనలు కనిపిస్తున్నాయి. చాలా పాఠశాలల్లో చేపట్టిన మరుమ్మతు, సుందరీకరణ పనులు ముందుకు సాగడం లేదు. ఫలితంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ బడుల్లో చేర్చేందుకు మొగ్గుచూపుతున్నారు. దీంతో ప్రభుత్వం బడిబాట లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నా ప్రయోజనం అంతంతమాత్రంగానే ఉంటోంది. మరికొద్దిరోజుల్లో కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఉమ్మడిజిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 'ఆంధ్రజ్యోతి' మంగళవారం నిర్వహించిన విజిట్‌లో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి.

- ఖమ్మం/కొత్తగూడెం, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్

హలో.. కమిషనర్!

నగరపాలకంలో సమస్యలపై నేడు ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్



మీ ప్రాంతంలో చెత్త సేకరణ సరిగ్గా జరగడం లేదా? డ్రెయినేజీలు పొంగి పొర్లుతున్నాయా? వాటి పూడిక తీయడం లేదా? వీధి దీపాలు వెలగడం లేదా? ఇంటి నెంబర్లు తప్పులు తడకలుగా ఉన్నాయా? రోడ్ల ఆక్రమణలు జరిగాయా? ఇలా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న మీరు మీ సమస్యలను నేరుగా నగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందండి. ఖమ్మం కార్పొరేషన్‌లో ఉన్న సమస్యలను విన్నవించుకునేందుకు కమిషనర్ అభిషేక్ అగస్త్యతో గురువారం 'ఆంధ్రజ్యోతి' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. నగర ప్రజలు నగరపాలక సంస్థలోని శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ లాంటి పలు విభాగాలకు చెందిన పరిష్కారానికి నోచుకోని సమస్యలను నేరుగా కమిషనర్‌కు విన్నవించుకోవచ్చు.

ఫోన్ ఇన్ తేదీ
5-6-2025 (గురువారం)

సెల్ నెంబరు
99854 11368

కాల్ చేయాల్సిన సమయం
ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం

విధులకు డుమ్మా కొడితే చర్యలు

ఖమ్మం స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్రీజ



వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

తిరుమలాయపాలెం/ ఖమ్మం కలెక్టరేట్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): వైద్య ఉద్యోగులు విధినిర్వహణలో అలసత్వం వహించి విధులకు డుమ్మాకొడితే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్రీజ పేర్కొన్నారు. బుధవారం తిరుమలాయపాలెంలోని వైద్యవిధాన పరిషత్‌ను ఆమె తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఇక్కడ పనిచేసే వైద్యాధికారి అవినాష్, మహేందర్‌రెడ్డి హాజరు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టి టూరు ప్రోగ్రాంతో బయటకు వెళ్లారు. దీంతో వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఏవో సీతారాంరెడ్డి, ఎంపీవోసూర్యనారాయణ, వైద్యాధికారి అమర్‌సింగ్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ప్రచారం కల్పించాలి

జిల్లాలోని నిరుద్యోగ యువత (డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి) డీఈఈటీ ప్లాట్ ఫామ్‌లో నమోదు చేసుకునేందుకు వీలుగా, విస్తృత ప్రచారం కల్పించాలని ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నిరుద్యోగ యువతలో అవగాహన కల్పించడానికి వీలుగా డీఆర్డీఏ, డీపీవో, మెప్మా విభాగాల్లో పనిచేస్తున్న మండల పంచాయతీ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు అవగాహన కల్పించాలన్నారు.

కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్లకు డివిజన్లు ఏర్పాటు చేయాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రశాఖ ఉత్తర్వులను జారీ చేసిన నేపథ్యంలో కొత్తగూడెం కార్పొరేషన్‌లో డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 3వ తేదీ నుంచి 21వ తేదీలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని మునిసిపల్‌శాఖ ఆదేశించింది. అందులో భాగంగా అధికారులు కార్యాచరణ చేపట్టారు.



60 డివిజన్లతో కొత్తగూడెం కార్పొరేషన్

- ఏర్పాటుకు అధికార యంత్రాంగం కసరత్తు
- ఒక్కొక్క డివిజన్‌కు 2,235 మంది ఓటర్లు
- 21 వరకు కొనసాగనున్న ప్రక్రియ

కొత్తగూడెం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్‌లో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతో పాటు సుజాతనగర్ మండలంలోని 7 పంచాయతీలు, కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో సుజాతనగర్ మండలంలోని నిమ్మలగూడెం, మంగపేట, నర్సింహసాగర్, నాయకులగూడెం, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, కోమటపల్లి గ్రామ పంచాయతీలను విలీనం చేశారు. దీంతో కార్పొరేషన్ వ్యాప్తంగా మొత్తం 60 డివిజన్లను ఏర్పాటు చేసేందుకు మునిసిపల్ అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఒక్కొక్క డివిజన్‌కు 2,235 ఓటర్లను ప్రామాణికంగా తీసుకుని కొత్త డివిజన్లను ఏర్పాటు చేయనున్నారు. ఏ డివిజన్ ఏ పరిధిలోకి వస్తుందో కూడా క్షుణ్ణంగా పరిశీలించి ఆ డివిజన్‌లోకి వచ్చే ఆయా ప్రాంతాలను గుర్తించి డివిజన్ తయారు చేస్తారు. వాస్తవానికి కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలో 36 వార్డులు, పాల్వంచ పట్టణంలో 24 వార్డులు ఉన్నాయి. కొత్తగూడెం పట్టణంలో 64,004 మంది ఓటర్లు ఉండగా పాల్వంచ పట్టణంలో 61,240మంది, సుజాతనగర్ మండలంలో విలీనమైన ఏడు గ్రామ పంచాయతీ పరిధిలో 9,027 మంది ఓటర్లు ఉన్నారు. అయితే కొత్తగూడెం పట్టణంలో ఉన్న మునిసిపాలిటీ పరిధిలో 36వార్డులను కార్పొరేషన్ కింద 29 డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. పాల్వంచ మునిసి పాలిటీ పరిధిలో 24వార్డులు ఉండగా వాటిని కార్పొరేషన్ పరిధిలో 27 డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. సుజాతనగర్ మండలంలో విలీనమైన ఏడు పంచాయతీలను నాలుగు డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. ఒక్కొక్క డివిజన్‌కు 2,235మంది ఓటర్లు ప్రామాణికంగా తీసుకుని మొత్తం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 60డివిజన్లను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలను రూపొందించారు. అయితే గత మునిసిపాలిటీ పరిధిలో ఉన్న వార్డులతోపాటు ప్రతి ఇంటికి నెంబర్లు మారనున్నాయి. ప్రధానంగా డివిజన్ల ఆధారంగా సరిహద్దులతో విభజన చేయనున్నారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయితే జాబితాను కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రదర్శించనున్నారు. ఈ డివిజన్లపై అభ్యంతరాలు ఉంటే వారం రోజులపాటు ఫిర్యాదులను స్వీకరించనున్నారు. ప్రధానంగా ప్రజల నుంచి ఆయా డివిజన్ల పరిధిలో ఉండే వివిధ పార్టీల నాయకుల నుంచి వచ్చే సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకోనున్నారు. ఈ మొత్తాన్ని నివేదిక తయారు చేసి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు స్థానిక ఎంపీ, జిల్లా మంత్రులకు అందించడమే కాకుండా ఆ నివేదికను కార్పొరేషన్ సీడీఎంకు కూడా పంపించనున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి

ఇందిరమ్మ ఇల్లు

- పాలేరులో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటా
- ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పాలేరులో ప్రతిఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలోని ఓ ఫంక్షన్‌హాల్లో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్‌లో కలిసి మంత్రి పొంగులేటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూసి తాను భావోద్వేగానికి లోనయ్యానని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందన్నారు. గత పాలకులు, ఎమ్మెల్యేలు, అధికారుల నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇళ్లపై పెట్టలేదన్నారు. తాము పేదల ఇళ్ల కోసం (మిగతా 6వ పేజీలో)

విధులకు ఆటంకం కలిగిస్తే ఊరుకోం

- కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు
- రామవరం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని జగ్గారం గ్రామంలో పర్యటన

74 సదస్సులు.. 6,923 దరఖాస్తులు

రెండోరోజు భారీగా వచ్చిన దరఖాస్తులు

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యలు పరిష్కరించేందుకు రెండోరోజు నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులకు దరఖాస్తులు భారీగా వచ్చాయి. ఖమ్మం జిల్లాలో బుధవారం 19 మండలాల్లో.. 74 గ్రామసభలు నిర్వహించగా 6,923 దరఖాస్తులు వచ్చాయి. 19మండలాల్లో రెవెన్యూ సదస్సులు జరగ్గా ఖమ్మంఅర్బన్ 445 దరఖాస్తులు అందాయి. ఖమ్మం రూరల్ మండలంలో 190, తిరుమలాయపాలెంలో 337, కూసుమంచిలో 144, చింతకానిలో 201, ముదిగొండలో 207, కొణిజర్లలో 955, సింగరేణిలో 588, కామేపల్లిలో 352, మధిరలో 182, ఎర్రుపాలెంలో 118, వైరాలో 349, రఘునాథపాలెంలో 417, సత్తుపల్లిలో 215, వేంసూరులో 239, పెనుబల్లిలో 190, కల్లూరులో 596, తల్లాడలో 659, ఏన్కూరులో 539 దరఖాస్తులు మొత్తం 6923 దరఖాస్తులు అందాయి.

పెరిగిన ధర.. తగ్గిన రాయితీ



గరికపాడు సొసైటీలో పచ్చిరొట్ట విత్తనాలు తీసుకువెళ్తున్న రైతు

- రైతులకు పచ్చిరొట్ట విత్తనాల ధరాఘాతం
- ఒక్క ఏడాదిలోనే భారీగా పెరిగిన ధరలు
- గత ఐదేళ్లుగా భారీగా తగ్గుతున్న రాయితీలు
- మాటలకే పరిమితమవుతున్న పాలకుల హామీలు

వైరా, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రైతుల అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయమని గొప్పలు చెబుతున్న ప్రభుత్వాలు రాయితీపై ఇచ్చే పచ్చిరొట్ట విత్తనాలపై ఈ ఖరీఫ్ సీజన్‌లో రేట్లు విపరీతంగా పెంచి తమ ఘనతను చాటుకున్నాయి. పచ్చిరొట్ట విత్తనాల రేట్లు విపరీతంగా పెంచి రాయితీలు మాత్రం పెంచలేదు. గత ఏడాది ఖరీఫ్ కంటే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 30కిలోల జీలుగుల ధరను రూ.1,021.50పైసలను, జనుముల 40కిలోల ధర రూ.1,062, పిల్లిపెసలు 20కిలోలకు రూ.974చొప్పున పెంచేశాయి. గత ఐదేళ్లలో పచ్చిరొట్ట

ఖమ్మం.. హరిత గుమ్మం



మొక్కలు నాటేందుకు సిద్ధం చేసిన ఖమ్మం డంపింగ్ యార్డు

- జిల్లాలో పల్లె నుంచి పట్టణాల వరకు పెరుగుతున్న వనసంపద
- అటవీశాఖ, డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో వృక్ష సంరక్షణ
- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- ఈ ఏడాది నినాదం 'బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్'
- ప్రకృతి ఒడిలోకి చేరిన 'వనజీవి'

ఖమ్మం సంక్షేమవిభాగం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): జీవ కోటికి ప్రాణవాయువు అందాలంటే పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకం. ఆధునిక కాలంలో వాయు కాలుష్యం, ప్లాస్టిక్ భూతం, అభివృద్ధి కోసం వృక్షాలను తొలగించటం వంటి అనేక చర్యలు, కారణాలతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు ఏదైనా కారణంతో ఒక వృక్షాన్ని తొలగించాల్సి వస్తే దాని స్థానంలో మూడు మొక్కలు నాటి వాటిని రక్షించాలనే నినాదంతో ప్రకృతి ప్రేమికులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వన మహోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి.

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

1973 జూన్ 5న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రపంచ దేశాలు నడుం బిగించాయి. సముద్ర కాలుష్యం, అధిక జనాభా, గ్లోబల్ వార్మింగ్, స్థిరమైన అభివృద్ధి వంటి అంశాలను తీసుకొని ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పించి (మిగతా 6వ పేజీలో)

రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి

చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ఖమ్మం కలెక్టరేట్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణాల్లో ఎంత స్టాకు అయిపోయింది. ఇంకా ఎంత నిల్వ ఉందనేది కచ్చితంగా ప్రదర్శించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం నగరం లో జూబ్లీపురా రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ పాస్ మిషన్‌లో లబ్ధిదారుని పేరు, థంబ్ వేసే విధానాన్ని పరిశీలించారు. మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి ఇవ్వడం వల్ల ఒక్కో లబ్ధిదారునికి కనీసం 30 నిమిషాలు పడుతోందని డీలర్ జానీమియా అదనపు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కార్డుదారులకు సమయానికి సన్న బియ్యం అందించాలన్నారు. తూకంలో తేడాలు రావద్దని తెలిపారు. స్టాకు వివరాలు ప్రదర్శించాలని, నిర్ణీత సమయంలో షాపు తెరిచివుంచాలని అన్నారు. ఆయన వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత తదితరులు ఉన్నారు.

సింగరేణిలో అధికారుల బదిలీలు..

రుద్రంపూర్, (సింగరేణి)/ఇల్లెందు/మణుగూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సింగరేణి పర్సనల్ విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ సింగరేణి యాజమాన్యం బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏజీఎంగా పని చేస్తున్న జి.రాజేంద్ర ప్రసాద్‌ను కార్పొరేట్‌పర్సనల్ విభాగానికి, ఇల్లెందు ఏరియాలో డీజీఎం పర్సనల్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకట మోహన్‌రావును కొత్తగూడెం ఏరియా పర్సనల్ విభాగానికి, కొత్తగూడెం కార్పొరేట్ వెల్ఫేర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కేసా నారాయణను హెచ్‌ఆర్‌డీ విభాగానికి బదిలీ చేశారు. ఎస్టీపీపీలో డీజీఎంగా విధులు నిర్వహిస్తున్న అజ్మీరా తుకారాంను ఇల్లెందు ఏరియాకు, కొత్తగూడెం ఏరియాలో డీజీఎంగా విధులు నిర్వహిస్తున్న శివకేశవరావును కార్పొరేట్ కార్యాలయంలోని సీపీఆర్ఎంఎస్ ట్రస్ట్‌కు, రామగుండంలో డీజీఎంగా విధులు నిర్వహిస్తున్న డి.కిరణ్‌బాబును ఎస్టీపీపీకి, శ్రీరాంపూర్ ఏరియాలో డిప్యూటీ పర్సనల్ మేనేజరుగా పని చేస్తున్న రాజేశ్వరావును కొత్తగూడెం ఎడ్యుకేషనల్ సొసైటీ విభాగానికి, మణుగూరు ఏరియాలో డిప్యూటీ పర్సనల్ మేనేజరుగా పని చేస్తున్న అవినాష్‌ను కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రికి, రామగుండం-3లో పర్సనల్ మేనేజరుగా పని చేస్తున్న గుర్రం శ్రీహరిని కార్పొరేట్ వెల్ఫేర్ వింగ్‌కు, మందమర్రిలో డీవైపీఎంగా పని చేస్తున్న బిందును కార్పొరేట్ హెచ్‌ఆర్‌డీ విభాగానికి, రామగుండం-1 ఏరియాలో డీవైపీఎంగా పని చేస్తున్న చక్రవర్తిని కార్పొరేట్ ఐఆర్‌వింగ్‌కు కొత్తగూడెం ఏరియా పీవీకే 5 ఇంక్లైన్‌లో డిప్యూటీ పర్సనల్ మేనేజరుగా పనిచేస్తున్న హరీష్‌ను కొత్తగూడెం ఏరియాకు, ఈఆర్‌పీ కార్పొరేట్‌లో డీవైపీఎంగా పనిచేస్తున్న శ్రావణ్‌కుమార్‌ను ఎస్సీ, ఎస్టీ లైజన్ సెల్‌కు, కొత్తగూడెం వెల్ఫేర్‌వింగ్‌లో పని చేస్తున్న కిరణ్‌కుమార్‌ను బెల్లంపల్లికి, ఎడ్యూకేషనల్ డిపార్టుమెంట్‌లో పని చేస్తున్న సునీల్‌కుమార్‌ను కార్పొరేషన్ వెల్ఫేర్ వింగ్‌కు, కిష్టారం ఓసీలో పని చేస్తున్న సందీప్‌ను మందమర్రి ఏరియాకు, రామగుండం-3లో పని చేస్తున్న హుస్సేన్‌ను కొత్తగూడెం ఏరియాకు బదిలీలు చేశారు. ఒకేసారి పర్సనల్ విభాగంలో ఏజీఎం, డీజీఎం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లను బదిలీ చేయడం జరిగింది.

జేఎస్‌జేబీ ప్రజంటేషన్‌లో
భద్రాద్రి జిల్లాకు ప్రత్యేక ప్రశంసలు

కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను ప్రశంసించిన కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ


ఇంకుడుగుంతలను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేష్ (ఫైల్)

కొత్తగూడెం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వం జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జలసంచాయి, జన భాగిదారి (జేఎస్‌జేబీ) కార్యక్రమంలో విజేత జిల్లాల సమావేశంలో భద్రాద్రి జిల్లా చేసిన ప్రజంటేషన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా జలశక్తి మంత్రిత్వశాఖ నుంచి ప్రత్యేకమైన ప్రశంసలు లభించాయి. హైరన్ మ్యాన్ ఆఫ్ జేఎస్‌జేబీ అని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కేంద్ర ప్రభుత్వ అధికారులు, జలశక్తి మంత్రిత్వశాఖ ప్రశంసించారు. జిల్లాలో అత్యధికంగా భూగర్భ జలాలు అడుగంటిపోకుండ ఉండేందుకు పలు మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ కార్యాలయాల వద్ద ఇంకుడుగుంతలు తవ్వించినందుకు కేంద్ర ప్రభుత్వం అభినందించినట్లు బుధవారం ఓ ప్రకటనలో కలెక్టర్ కార్యాలయం ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రతిపాదించిన హోల్ ఆఫ్ గవర్నమెంట్, హోల్ ఆఫ్ సొసైటీ భావనను అత్యంత ప్రభావంతంగా ఆచరణలోకి తీసుకొచ్చిన జిల్లాగా భద్రాద్రి జిల్లా గుర్తింపు పొందింది. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు, జూనియర్ కళాశాలలు, రైతు వేదికలు, పోలీస్‌స్టేషన్లు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, వాటర్ ట్యాంక్ ప్రాంతాలు, పల్లె ప్రకృతివనాలు, గృహ ప్రకృతివనాలు, రోడ్లకు ఇరువైపుల వివిధ ప్రదేశాల్లో 29, 103 ఇంకుడు గుంతలను పూర్తి చేయడం జరిగింది. ఇంకా 2581 ఇంకుడు గుంతలు నిర్మాణ ప్రగతిలో ఉన్నాయి.ఉపాధి హామీ పథకం కింద అర్హులైన రైతులకు ఫామ్‌పాండ్స్ (నీటికుంటలు) మంజూరు చేయడం జరిగింది. పేద రైతులు కూడా తమ సొంత ఖర్చుతో ఫామ్‌పాండ్స్ తవ్వి మద్దతు తెలిపారు. సింగరేణి, ఐటీసీ సంస్థలు కూడా కొన్ని వాటర్ రీచార్జ్ స్ట్రక్చర్స్ వారి విధులతో పూర్తి చేశారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని ప్రభుత్వ భవనాల వద్ద ఒక మీటరు వెడల్పు లోతులో ఇంకుడుగుంతలు కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలన్న సంకల్పంతో అధికారులు స్వయంగా శ్రమదానం చేసి ఇంకుడుగుంతలను నిర్మించారు. ఈ కృషిని చూసిన ప్రజలు ప్రేరణ పొందుతూ మత స్థాయిలో భాగస్వామ్యం చేశారు. ఫలితంగా భద్రాద్రి జిల్లా మొత్తం ఇంకుడుగుంతలతో నిండి కనిపిస్తోంది. ఇది ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు కలిసినప్పుడు సాధ్యమయ్యే విజయానికి ప్రతీకంగా నిలిచిందని చెప్పవచ్చు. ఆలస్యంగా ప్రారంభించినప్పటికి 29,103 ఇంకుడు గుంతలను నిర్మించి క్యాటగిరి- 3లో నిలిచిన భద్రాద్రి జిల్లాకు కేంద్రం నుంచి సీఎస్ఆర్ మద్దతు అందిస్తామని కూడా హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ అధికారులు, కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ మంత్రి జిల్లా కలెక్టర్‌తోపాటుగా మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ సిబ్బందిని ముంచెత్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ రకంగా విజయానికి శ్రమించిన ఇంకుడు గుంతల ప్రచారాన్ని స్వీకరించి అంకితభావంతో అమలుచేసిన మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ సిబ్బందికి అభినందనలు తెలియచేస్తున్నామని కూడా ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అధికారులకు ప్రశంసలు అందించిన జలశక్తి మంత్రిత్వశాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన టేబుల్ టెన్నిస్ శిబిరం


బహుమతులు అందుకున్న చిన్నారులు

ఖమ్మం స్పోర్ట్స్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో గత 40 రోజులుగా జరిగిన టేబుల్ టెన్నిస్ వేసవి శిక్షణా శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా శిబిరం నిర్వాహకుడు, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ ఓలేటి సాంబమూర్తి వేసవి శిబిరం ముగింపు రోజున శిక్షణలో పాల్గొన్న చిన్నారులకు పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రశాంతలక్ష్మి, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని విజయ్, సంయుక్త కార్యదర్శులు అనెం రాజేష్, మజాహర్, సాయిశివ, డాక్టర్లు కిరణ్, దివ్యశ్రీ, బండి చరణ్, నీరజ, రంగా క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జయరాజు ముందు తరాలకు స్ఫూర్తి

భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్


కవి జయరాజును సన్మానిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కవి జయరాజు అందించిన స్ఫూర్తి, ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు, సుందర సమాజ నిర్మాణానికి చేస్తున్న కృషి ముందు తరాలకు ఆదర్శంగా ఉంటుందని భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని పురస్కరించుకొని, హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ స్ఫూర్తి దాతగా కోటి రూపాయల నగదు బహుమతి అందుకున్న జయరాజును ప్రత్యేకంగా ఆహ్వానించి, తన చాంబర్‌లో ఘనంగా శాలువాతో సత్కరించి, మొక్కను బహుకరించారు. జయరాజు మాట్లాడుతూ దేశం గర్వించే స్థాయిలో ఇంకుడు గుంతల నిర్మాణంలోనూ, రైతులకు మునగసాగు, ఎండలపై అవగాహన కల్పించడంలో, జిల్లాను ముందు వరుసలో నిలపడం, జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా జయరాజుతో పాటు, ప్రకృతి ఆశ్రమం కమిటీ సభ్యులు కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆశ్రమం సభ్యులు రాజేంద్ర ప్రసాద్, సైదులు, నాగా సీతారాములు, సుగుణరావు, వెంకట ముత్యం, గుణ సురేష్, వరలక్ష్మి, శోభారాణి, సాగర్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణతో క్రీడల్లో రాణించాలి : కలెక్టర్

క్రమ శిక్షణతో క్రీడల్లో రాణిస్తూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తే పతకాలు సాధించవచ్చని భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం అన్నారు. శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వేసవి శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా రైఫిల్ షూటింగ్‌కు హాజరైన 75 మంది క్రీడాకారులకు ధ్రువపత్రాలను అందజేసి మాట్లాడారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో పరంధామరెడ్డి, రాష్ట్ర రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జె.కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, అధ్యాపకులు పూర్ణచంద్రరావు, శిక్షకుడు నబీ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నిపుణులైన కోచ్‌లతో నిరుద్యోగ యువతకు శిక్షణ

భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్


శిక్షణ ఇచ్చే గదులను పరిశీలిస్తున్న పీవో

భద్రాచలం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ద్వారా ఉద్యోగ ప్రకటనలు వెలువడగానే గిరిజన నిరుద్యోగ యువతకు ఐటీడీఏ ద్వారా ఎస్ఐ, పోలీసు, డీఎస్సీ, ఇతర గ్రూప్ వన్ పరీక్షలకు సన్నద్ధం చేయడానికి నిష్ణాతులైన కోచ్‌లతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. బుధవారం శిక్షణ తీసుకునే గిరిజన యువతకు ఉచిత వసతి, భోజన సౌకర్యం శిక్షణ నేర్పించే వైటీసీ, పీఈటీసీ, ఎన్ఆర్‌సీలోని ఖాళీగా ఉన్న రూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా వివిధ గ్రూపులకు నిష్ణాతులైన కోచ్‌లు నియమించి వారు ఏ గ్రూపులలో పాల్గొంటారో వాటికి సంబంధించిన పూర్తి స్థాయి శిక్షణ అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఉద్యోగానికి సంబంధించిన ప్రభుత్వ ప్రకటనలు వెలువడగానే తప్పనిసరిగా పూర్తిస్థాయిలో శిక్షణ అందిస్తామని అన్నారు. అనంతరం పీఎంఆర్‌సీ భవనంలో రెండో విడత ఉద్దీపకం బుక్‌లెట్స్‌కు సంబంధించిన డాటా వివరాలను గిరిజన సంక్షేమ శాఖ డీడీ మణెమ్మను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాంగణంలో నిర్మాణం చేపడుతున్న షటిల్ కోర్టు, ఇండోర్ క్రీడా స్థలంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి ఈ నెలాఖరు వరకు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజు, డీడీ మణెమ్మ, ఏసీఎంవో రమేష్, క్రీడల అధికారి గోపాలరావు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగిస్తే ఊరుకోం

కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు


గొత్తికోయలతో మాట్లాడుతున్న కొత్తగూడెం ఎఫ్‌డీవో కోటేశ్వరరావు

చుంచుపల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అటవీశాఖ అధికారులు, సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు బుధవారం హెచ్చరించారు. రామవరం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ముసలి వర్రీ బీట్ పరిధిలో గల జగ్గారం గ్రామంలో పర్యటించి గొత్తికోయలతో మాట్లాడారు. పోడు వ్యవసాయం గురించి అవగాహన కల్పించి అడవిలోని చెట్లను నరికి వేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో భాగంగా అటవీశాఖ సిబ్బంది పని చేస్తున్నప్పుడు వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగజేసిన, దాడులు చేసిన పోలీస్, ఫారెస్ట్ కేసులు నమోదు చేస్తామన్నారు. రిమాండ్‌కు తరలించే విధంగా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి తహసీల్దార్ పి.కృష్ణ, కొత్తగూడెం టూటౌన్ సీఐ డి.ప్రతాప్, ఎస్ఐ కిషోర్, రామవరం , కొత్తగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సీహెచ్.శ్రీనివాస్, వి.శ్రీనివాసరావు, పెనగడప ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పిల్లి సలూజ, టి.వెంకటేశ్వర్లు, సిబ్బంది ఎస్.శ్రీనివాస్, రాము, కళ్యాణి, ప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు


లబ్ధిదారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(5వ పేజీ తరువాయి)

ఈ సంవత్సరం రూ.22వేల 500కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమమే అజెండాగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా మొదటి విడతలో ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసిందన్నారు. ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడా లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామన్నారు. 20లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత పాలకులు ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే తాము పేద ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని, ప్రతి ఏడాది అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు అందాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. నాణ్యమైన ఇళ్ల నిర్మాణంపై జిల్లాస్థాయి అధికారి నుంచి పంచాయతీ కార్యదర్శి వరకు అవసరమైన శిక్షణ అందించామన్నారు. పైలెట్ ప్రాజెక్టు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇప్పటివరకు 50 ఇళ్లు పూర్తి చేశామన్నారు. 500 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం భారీగా ప్రజాధనం వినియోగిస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో సద్వినియోగమయ్యేలా చూస్తున్నామన్నారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్లు మంజూరు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో ఖమ్మం సీపీ సునీల్‌దత్, ఆర్డీవో నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకురాలు స్వర్ణకుమారి, పాల్గొన్నారు.

మెరుగుపడితేనే మహిళా సాధికారత

- అరకొరగా మహిళా ఉత్పత్తులు
- కొన్నింటిపై కొనుగోలుదారుల మక్కువ
- రోజుకు రూ.16వేల నుంచి రూ.20వేల గిరాకీ
- మహిళా మార్టు అమ్మకాలపై దృష్టి సారించాలి


ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న బాలుడు


ఆకట్టుకుంటున్న మహిళా ఉత్పత్తులు

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే వినూత్నంగా తొలిసారిగా ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన మహిళా మార్టును మెరుగు పరిస్తేనే మహిళా సాధికారిత అని కొనుగోలుకు వచ్చిన ప్రజలు పేర్కొంటున్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కేఎంసీ కమిషనర్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ అభిషేక్ అగస్త్య ప్రత్యేక చొరవ తీసుకొని వారం రోజుల క్రితం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఖమ్మంలో మహిళా మార్టును ప్రారంభించారు. అయితే మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం కావటంతో ప్రారంభంలో కొనుగోలుదారులు సంఖ్య గణనీయంగానే ఉంది. కానీ వారం రోజులుగా కొంత తగ్గుదల కనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. మహిళలు చేతితో చేసిన బొమ్మలు, చీరలు, దుస్తులు, అల్లికలు, మట్టి కుండలు, ఫ్యాన్సీ వస్తువులు, పిండి పదార్థాలకు మంచి గిరాకీ అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని రకాల పప్పులు, కారం వాటిపై ప్రజలు పెద్దగా మక్కువ చూపటం లేదు. పిండితో తయారు చేసిన ఆహారపు పదార్థాలు కూడా అంతకు రుచించటం లేదని తెలుస్తోంది. మహిళా మార్టులో కొనుగోలు చేసిన ప్యాకింగ్ తూకం కొనుగోలుదారులు మరోసారి సరి చూసుకునేందుకు కనీసం తూకాలు ఏర్పాటు చేయలేదు. దీంతో పిండి పదార్థాలు, ఇతర ప్యాకింగ్‌లు కొనుగోలు చేసిన వారు కొంత విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మహిళా మార్టు ప్రారంభమై వారం రోజులైనా ఇంకా ఖాళీగానే మార్టులోని ర్యాక్‌లు కనిపిస్తున్నాయి.

సెర్ప్‌కు ప్రత్యేకంగా డీపీఎంలు ఉన్నా కూడా జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాల నుంచి వినూత్నమైన మహిళా ఉత్పత్తులను మార్టుకు తరలించకపోవటం సమన్వయలోపంగా తెలుస్తోంది. రోజుకు రూ.16వేల నుంచి రూ.20వేల వరకు కొనుగోలు జరగటంతో మహిళా మార్టు నిర్వాహణ భవిష్యత్‌లో సమస్యగా మారే ప్రమాదం కూడా ఉంది.

పెరిగిన ధర.. తగ్గిన రాయితీ

(5వ పేజీ తరువాయి)

విత్తనాల రాయితీని తగ్గిస్తూ రేటును మాత్రం విపరీతంగా పెంచారు. ఈ ఐదేళ్ల కాలంలో 30కిలోల జీలుగుల ధర రూ.1,576, జనుములు 40కిలోలు రూ.1,580.80పైసలు, పిల్లిపెసలు 20కిలోలు రూ.1,479చొప్పున పెరిగాయి. గత ఏడాది ఖరీఫ్‌లో జీలుగులు 30కిలోల ధర రూ.1,116కాగా, ఈ ఏడాది రూ.2,137.50కు పెరిగింది. జనుములు 40కిలోలు గత సంవత్సరం రూ.1,448కాగా, ఈ సంవత్సరం రూ.2,510లకు, పిల్లిపెసలు 20కిలోలు గత సంవత్సరం రూ.1,084కాగా, ఈ సంవత్సరం రూ.2,058కి పెరిగింది. కేవలం ఒక్క సంవత్సరం వ్యవధిలోనే ఇంత భారీగా పచ్చిరొట్ట విత్తనాల ధరలు పెరగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. జీలుగులు కిలో ఒక్కంటికి రూ.142.50కాగా సబ్సిడీ రూ.71.25పైసలు మిగిలి మొత్తాన్ని రైతు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జనుములు కిలో ఒక్కంటికి రూ.125.50కాగా రాయితీ రూ.62.75 మిగిలిన మొత్తం రైతు భరిస్తున్నాడు. పిల్లిపెసలు కిలో ఒక్కంటికి రూ.205.50కాగా, సబ్సిడీ రూ.102.75పైసలుగా ఉంది. అంటే రాయితీ 50శాతానికి పరిమితమైంది. గత ఏడాది ఖరీఫ్‌లో జనుములు కిలో ఒక్కంటికి రూ.93 ఉండగా రాయితీ రూ.55.80కాగా, రైతు రూ.37.20 చెల్లించాడు. జనుములు కిలో ఒక్కంటికి రూ.90.50కాగా, రాయితీ రూ.54.30 కాగా రైతు రూ.36.20చెల్లించాడు. పిల్లిపెసలు కిలో ఒక్కంటికి ధర రూ.135.50కాగా రాయితీ రూ.81.30 ఉండగా రైతు రూ.54.20చెల్లించారు.

2023లో జీలుగులు కిలో ఒక్కంటికి రూ.80.25కాగా, రాయితీ రూ.52.16ఉండగా రైతు రూ.28.09చెల్లించారు. జనుములు కిలో ఒక్కంటికి రూ.87.50కాగా, రాయితీ రూ.56.88 ఉండగా రైతు రూ.30.62పైసలు చెల్లించారు. పిల్లిపెసలు కిలో ఒక్కంటికి రూ.100.50పైసలు కాగా రాయితీ రూ.65.33కాగా రైతు రూ.35.17 చెల్లించారు.

2022లో జీలుగులు కిలో ఒక్కంటికి రూ.63.25 ఉండగా రాయితీ రూ.41.11పైసలు కాగా రైతు రూ.22.14చెల్లించారు. జనుములు కిలో ఒక్కంటికి రూ.83.25కాగా, రాయితీ రూ.54.11పైసలు ఉండగా రైతు రూ.29.14పైసలు చెల్లించారు. పిల్లిపెసలు కిలో ఒక్కంటికి రూ.88.50కాగా, సబ్సిడీ రూ.57.52 ఉండగా రైతు రూ.30.98పైసలు చెల్లించారు. 2021లో జీలుగులు కిలో ఒక్కంటికి రూ.53.50ఉండగా, రాయితీ రూ.34.78 కాగా, రైతు రూ.18.72పైసలు చెల్లించారు. జనుములు కిలో ఒక్కంటికి రూ.66.36కాగా, రాయితీ రూ.43.13పైసలు ఉండగా, రైతు రూ.23.23చెల్లించారు. పిల్లిపెసలు కిలో ఒక్కంటికి రూ.82.27ఉండగా, సబ్సిడీ రూ.53.47 కాగా రైతు రూ.28.80పైసలు చెల్లించారు. ఈ ఏడాది మాత్రం ఈ సబ్సిడీలన్నీ 50శాతానికి తగ్గించారు. దాంతో రైతుపై పచ్చిరొట్ట విత్తనాల భారం పడింది. భూసారాన్ని పెంచేందుకు రైతులు విధిగా పచ్చిరొట్ట విత్తనాలు సాగుచేయాలని ప్రకటనలు ఇస్తున్న పాలకులు వారికి పంపిణీ చేస్తున్న విత్తనాల రాయితీలో మాత్రం భారీగా కోత విధించటం పట్ల రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

యువతను సన్మార్గంలో నడిపించడమే డీవైఎఫ్ఐ లక్ష్యం

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్


సైకిల్ యాత్ర సభ్యులకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

ఖమ్మం రూరల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): యువతను సన్మార్గంలో నడిపించడమే డీవైఎఫ్ఐ లక్ష్యమని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 12 రోజులపాటు సైకిల్ యాత్ర నిర్వహిస్తు రూరల్ మండలంలోకి బుధవారం ప్రవేశించింది. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర సభ్యులను సత్యనారాయణపురం వద్ద సీపీఎం శ్రేణులు, స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాత్ర సత్యనారాయణపురం, నాయుడుపేట, పెద్దతండా, వరంగల్‌క్రాస్ రోడ్డు, తెల్దారుపల్లి, మద్దులపల్లి, పొన్నేకల్లు, తల్లంపాడు, ఆరెంపుల, ముత్తగూడెం, తదితర గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత ను కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ జాబ్ క్యాలెండర్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ, వట్టికోటి నరేష్, అరవింద్, నరేష్ రెడ్డి, నాయకులు బత్తినేని వెంకటేశ్వర్లు, నండ్రా ప్రసాద్, సుదర్శన్‌రెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

ఖమ్మం.. హరిత గుమ్మం

(5వ పేజీ తరువాయి)

విజయం సాధించాయి. ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నారు. 143కు పైగా దేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఈ సంవత్సరం 'బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ (ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయండి) 2025' నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి పిలుపునిచ్చారు. పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించటం పర్యావరణానికి హాని కలిగించే వాటిని నిర్మూలించటం, పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చే వస్తువుల వినియోగం పెంపు ప్రధాన ఉద్దేశ్యంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లాలోనూ ప్లాస్టిక్ అంతం నినాదంతో గురువారం ర్యాలీలు, అవగాహన సదస్సులను అధికారులు ఏర్పాటు చేశారు.

హరిత గుమ్మంగా ఖమ్మం

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న ఖమ్మం జిల్లా హరిత గుమ్మంగా రాష్ట్రంలోనే పలు గ్రీన్ అవార్డులను సొంతం చేసుకొంది. జిల్లా విస్తీర్ణం మొత్తం 4,360చదరపు కిలోమీటర్లు కాగా అందులో 637.135 చదరపు కి.మి అటవీశాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న అటవీ వృక్షాల సంరక్షణతో పాటుగా కొట్ల మొక్కలను పెంపకం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్డీఏ ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేసి ప్రకృతి పల్లె వనాలు పేరుతో మొక్కల సంరక్షణ చేపడుతున్నారు.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం అమృత్ మిత్రాల వ్యవస్థను ఏర్పాటు చేసి జిల్లాలోని ఖమ్మం నగర పాలక సంస్థలో ఫ్రీడమ్‌పార్కు, ఖానాపురం ఊరచెర్వు, డంపింగ్ యార్డులో 7,500 మొక్కలు, వైరా మున్సిపాలిటీలో సోమవారం చెరువులో 1,000 మొక్కలు, మధిరలో అంబారుపేట చెరువులో 600, సత్తుపల్లిలో వేశ్యకుంట చెరువులో 500 మొక్కలు, ఎంపిక చేసిన ఇతర చెరువులు, ట్యాంక్‌బండ్‌లు, పార్కుల్లో వేలాది మొక్కలు నాటేందుకు సిద్ధం చేశారు. మొక్కలను నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కల పెంపకాన్ని 'అమృత మిత్రాలు' పర్యవేక్షణ చేయనున్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో పచ్చని ఖమ్మం జిల్లాగా మార్చేందుకు ఇప్పటికే అధికారులు నర్సరీల్లో లక్షల మొక్కలను పెంచారు.

తన జీవితాన్ని మొక్కలు పెంపకానికి, వనాల సంరక్షణకే త్యాగం చేసిన పద్మశ్రీ దరిపల్లి రామయ్య (వనజీవి రామయ్య) ఏప్రిల్ 12న ప్రకృతి ఒడికి చేరారు. ఆయన తన భార్య జానమ్మతో కలిసి వనాల సంరక్షణకు జీవితకాలం విశేషంగా కృషి చేశారు. కోటికి పైగా మొక్కలకు జీవం పోశారు. 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదంతో తన దైన శైలీలో ఇంటి నుంచి కాలు బయట పెడితే మెడలో మొక్కల సంరక్షణ బోర్డులను ఉంచుకొని వనజీవి రామయ్యగా దేశ వ్యాప్తంగా ఖ్యాతి పొందారు. ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో దరిపల్లి లాలయ్య పుల్లమ్మ దంపతులకు జన్మించిన వనజీవి రామయ్య ఐదేళ్ల వయస్సులో పాఠ్యపుస్తకంలో అశోక చక్రవర్తి మొక్కలు నాటించారనే పాఠం స్ఫూర్తితో మొక్కలు నాటడంపై మక్కువ చూశారు. తర్వాత వివాహం జరిగి కుటుంబ బాధ్యతలు మోస్తూనే ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతిసారి వంశ పారంపర్యంగా వచ్చిన వ్యవసాయ భూమిని విక్రయించి కుటుంబాన్ని పోషించారు. కానీ మొక్కల పెంపకాన్ని మాత్రం వీడలేదు. ఈ క్రమంలో ఆయన అనేక అవార్డులను కైవసం చేసుకున్నారు. వనజీవి రామయ్య ప్రకృతి ఒడిలోకి చేరిపోవటంతో ప్రస్తుతం ఆయన లేని లోటు కనిపిస్తోంది.

బడులకు వేళాయే.. సమస్యలు తొలగవాయే!

» ఈ ఏడాదీ ప్రభుత్వ విద్యార్థులకు అవస్థలు తప్పనట్టే..
» మరమ్మతులు, ఆధునికీకరణ పనులు ఎక్కడివక్కడే..



ఖమ్మం నగరంలోని వడ్డెర కాలనీలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల

(ఖమ్మం/కొత్తగూడెం, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్)

కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కాబోతుంది. ఈ నెల 12వతేదీన పాఠశాలలు తెరుచుకోనున్నాయి కానీ ఉమ్మడి జిల్లాలోని చాలా ప్రభుత్వపాఠశాలలు మాత్రం సమస్యల తోనే విద్యార్థులకు స్వాగతం పలకబోతున్నాయి. ఆయా పాఠశాలల్లో వేసవిలోనే పూర్తిస్థాయి మరమ్మతులు చేయాల్సి ఉన్నా.. అవి పూర్తికాలేదు. చాలా స్కూళ్లలో ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. మరుగుదొడ్లతోపాటు మంచినీటి సరఫరా అసంపూర్తి భవనాలను పూర్తిచే యడం, శిథిలావస్థలోని భవనాలు తొలిగించడం, కురు స్తున్న భవనాలకు మరమ్మతులు, ప్రధాన ద్వారాలు, కిటికీ లకు తలుపులు ఏర్పాటుచేయడం లాంటివి పూర్తి చేయాలి. అలాగే పాఠశాలలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి. ఒకవైపు ప్రైవేటు పాఠశాలలు వేసవిలో కూడా అడ్మిషన్లు జరుపుతూ కళకళలాడుతుండగా ప్రభుత్వ పాఠశాలలు మాత్రం వెలవెలబోతున్నాయి. వాస్తవానికి వేసవిలో కూడా పాఠశాలలు తెరిచి ఉంచి బడిబాట లాంటి కార్యక్రమంతో అడ్మిషన్లు భారీగా చేర్పించాల్సి ఉంది. ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసినా, ఉపాధ్యాయులను నియమించినా క్షేత్రస్థా యిలో తల్లిదండ్రులను మెప్పించి పిల్లలను ప్రభుత్వ బడు లకు రప్పించడంలో ఉపాధ్యాయులు అంతగా శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కొత్త విద్యార్థులు రావడంలేదు. పాఠశాలల పునఃప్రారంభానికి గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికారులు పాఠ శాలల పరిశుభ్రత, మర్మతులు, సౌకర్యాల కల్ప నపై దృష్టి పెట్టాల్సి ఉంది. ఉమ్మడిజిల్లాలోని పలు పాఠశాలలను బుధవారం 'ఆంధ్ర జ్యోతి' విజిట్ చేయగా అనేక సమస్యలు దర్శనమిచ్చాయి.



భద్రాచలంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో నిలిచిపోయిన భోజనశాల నిర్మాణం

ఆంధ్రజ్యోతి విజిట్

ఖమ్మం : నగరంలోని ఖాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వడ్డెర కాల నీలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నా జిల్లా అధి కారులు పట్టించుకోవటంలేదు. ఈ పాఠశా లను 1958లో ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు ఎందరో విద్యార్థులు ఈ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ఈ పాఠశాల భవనం నేడు శిథిలావ స్థకు చేరుకుంది. దాంతో పక్కనే మరో భవనం నిర్మించి అందులో పాఠాలు బోధిస్తున్నారు. కానీ పాత భవనాన్ని తొలగించకపోవడంతో తరచూ ఆవరణలోకి పాములు, తేళ్ల తదితర విష పురుగులు వస్తున్నాయి. దీనికి తోడు మందుబాబులకు అడ్డాగా కూడా మారింది. అలాగే వడ్డెర కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల భవనాలు కూడా శిథిలావస్థలో ఉన్నాయి. ఈ పాఠశాలను తొలుత రోటరీనగర్‌లో, తరువాత గాంధీచౌక్‌లో, ఆ తరువాత రమ ణగుట్టలో, ప్రస్తుతం వడ్డెరకాలనీలో ఏర్పాటు చేశారు. ఈ భవనం గతంలో బాలవెలుగు పాఠశాల నిర్వహించిన పాత భవనంలో నిర్వహించారు. భవనాలు శిథిలావస్థకు రావడంతో పక్కనే మరో రేకుల షెడ్డు ఏర్పాటు చేసి అందులో తరగతులు నిర్వహిస్తున్నారు. వర్షాకాలంలో ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితేంటా అన్న భయం మధ్యే నిర్వహిస్తున్నారు. వీటితో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో శిథిల భవనాలు ఉన్నాయి.

● ఖమ్మం జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లల్లో కలిపి మొత్తం 1594 ఉండగా 1,89,860మంది చదు వుతున్నారు. వీటిలో ఇందులో 284 ప్రైవేటు పాఠశాలలు కాగా.. 1310 సర్కారు బడులున్నాయి. 87,899 మంది ప్రైవే టులో చదువుతుండగా.. 1,07,961 మంది ప్రభుత్వ బడుల్లో చదువుతున్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతుల కోసం 955 రకాల పనులు చేపట్టగా 855పనులు పూర్తయ్యాయని, ఇందుకోసం రూ.23కోట్లు ఖర్చుపెట్టామని, ఇంకా రూ.10కోట్లు నిధులు రావాల్సి ఉందని అధికారులు లెక్కలు చెబుతున్నారు.

● భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో మొత్తం 1,681 పాఠశాలలుండగా 1,68,745మంది చదవుతున్నారు. ఇందులో 205 ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. 61,555 మంది చదువుతున్నారు. 1,476 సర్కారు బడుల్లో 1,07,190 మంది విద్యనభ్యసి స్తున్నారు. ఇక్కడ కూడా ప్రభుత్వ పాఠ శాలల్లో మరమ్మతులు పూర్తి కావాల్సి ఉంది.

భద్రాద్రి జిల్లాలో..

కొత్తగూడెం : భద్రాద్రి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులు కల్పించేందుకు రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా ఆశించిన మేర ప్రగతి కనిపించడం లేదు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా 2021లో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు నేటికీ పూర్తికాలేదు. 1131 పాఠశాలల్లో పనులకు గాను రూ.88కోట్లు మంజూరవగా రూ.62కోట్ల పనులు పూర్తిచే శారు. మరో రూ.26కోట్ల మేర అభివృద్ధి పనులు ప్రారంభా నికి నోచుకోలేదు. జిల్లాలో విడతలవారీగా 368పాఠశాలల్లో మేజర్, మైనర్ పనులకు రూ.626కోట్లు కేటాయించారు. వీటిల్లో 429కోట్ల పనులు చేశారు. అభివృద్ధి పనుల్లో 107ఇరిగేషన్, 8పబ్లిక్ హెల్త్, 52పంచాయతీరాజ్, 48అర్ అండ్‌బీ, 85టీఎస్‌డబ్ల్యూఐడీసీ, 68ట్రైబల్ వేల్ఫేర్ శాఖలకు కేటాయించారు. ఇదిలావుండగా 272 పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు. 163పాఠశాలలకు బిల్లులు చెల్లించారు. ప్రస్తుతం పెయింటింగ్ పనులు జరుగుతున్నాయి. 96పాఠ శాలల్లో నిర్మాణపనులు నిలిచిపోయాయి. సుమారు 33 స్లాబ్‌లు మరమతులకు గురై వర్షం వస్తే కురిసే పాఠశాల లను గుర్తించారు. 43 బడుల్లో మరుగుదొడ్ల సమస్యలు గుర్తించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పాఠశాలల్లో మౌలికవసతుల కల్పనకు రూ. 70కోట్లు కేటాయించి అమ్మ ఆదర్శ కమిటీల పేరుతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. జిల్లాలోని 641 లోకల్ బాడీ స్కూళ్లకు రూ. 20.45కోట్లు, 218 ట్రైబల్ వేల్ఫేర్ పాఠశాలలకు రూ.49.56 కోట్లు కేటాయించారు. వీటిల్లో సుమారు రూ.54కోట్లు ఖర్చు చేశామని అధికారులు తెలిపారు. జిల్లాలో 68పాఠశాలల్లో పనులు చేసిన బిల్లులకు సంబంధించిన నివేదికలు విద్యా శాఖకు నేటికీ చేరలేదు. ప్రధానోపాధ్యాయులతో పాటు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కూడా నిధులు విడుదల చేస్తూ అభివృద్ధి పనులు ప్రారంభించింది. రూ.25వేలలోపు పనులు పూర్తిచేసిన తరువాత పాఠశాలల్లో కమిటీ సమావేశమై నిధులు విడుదల చేస్తుండగా.. రూ.1లక్ష లోపు ఎంపీడీవో, అపై కలెక్టర్ అను మతితో కాంట్రాక్టర్లకు నిధులు చెల్లిం చారు. 639పాఠశాలలకు తాగునీరు, 397పాఠశాలలకు మైనర్ రిపేర్లు, 610పాఠశాలల్లో మరుగుదొడ్లు, 477పాఠశాలల్లో విద్యుత్ పనులు, 41 గ్రామీణ బాలికల పాఠశాలల్లో, 5 పట్టణ బాలి కల పాఠశాలల్లో మరుగు దొడ్లు నిర్మించారు.

భద్రాచలం : నియోజక వర్గం పరిధిలోని భద్రా చలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని పలు పాఠశా లల్లో సమస్యలు ఇంకా పరి ష్కారానికి నోచుకోలేదు. భద్రా చలం నన్నపనేని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మన ఊరు మన బడి కింద గతంలో రూ.7.50 లక్షలతో చేపట్టిన భోజనశాల నిర్మాణం ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపో వడంతో మధ్యలోనే ఆగింది. గత ప్రభుత్వ నుంచి ఇప్పటి వరకు కదలిక లేదు. అలాగే పాఠశాల ప్రాంగణంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు ఒకే వంట షెడ్ ఉండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. భద్రాచలం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో భారీ వర్షాలు పడితే తరగతి గదుల సమీపంలోకి నీరు చేరుతోంది. దుమ్ముగూడెం మండలంలో 12 పాఠశాలల భవనాల పరి స్థితి ఇబ్బందికరంగా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రహరీలు లేని పాఠశాలలు 26 కాగా, మానెగట్టు ఎంపీపీఎస్‌లో ఇంకా తాగునీటి సౌకర్యం లేదు. దుమ్ముగూడెం మండలంలో 15 బాలుర, 12 బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు సక్రమం గా లేవు. చర్ల మండలంలోని ఆర్సీపురం, కిష్టారంపాడు, కొరకట్‌పాడు, బూరుగుపాడు గ్రామాల్లో పక్కా భవనాలు లేకపోవడంతో వర్షాకాలంలో వర్షంపడితే పాఠశాలలకు సెలవు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. అలాగే సుమారు 20 పాఠశాలలకు మరుగుదొడ్లు లేవు. 25 పాఠశాలలకు ప్రహ రీలు లేవు. 16 పాఠశాలలను విద్యుత్ సమస్య వేధిస్తోంది. ఇంకా పలు పాఠశాలలు వానలకు కురుస్తున్నాయి. చింత గుప్ప పాఠశాల అధ్వానంగా ఉంది. చిన్నపాటి వర్షం పడినా వరద పాఠశాలలోకి వచ్చి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.



అశ్వారావుపేట: అశ్వారావుపేట మండలంలో ఇప్పటికీ అనేక పాఠశా లలు సమస్యలకు నిలయాలుగా ఉన్నా యి. విద్యార్థులు ఇబ్బందులు పడు తూనే చదువులు సాగిస్తున్నారు. వడ్డెర రంగాపురం, ఆసుపాక, నారంవారి గూడెం బడుల్లో మరుగుదొడ్ల సమ స్య తీవ్రంగా ఉంది. తిరుమల కుంట కాలనీ, తోగ్గుడెం, దిబ్బ గూడెం(ఎ), కొత్తకావడి గుండ్ల, గోగులపుడి పాఠ శాలల్లో ప్రహరీలు లేకపోవటంతో విద్యా ర్థులు ఇబ్బం దులు పడుతున్నారు. కొద్దిరోజుల క్రితం బడి బాటలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదినారా యణ సందర్శించి మిగిలిన అన్ని పాఠశా లల్లో మౌలిక సదుపా యాల కల్పనకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. చంద్రు గొండ మండలంలో 37 ప్రభుత్వ పాఠ శాలలకు గాను మన ఊరు-మనబడి పథకంలో 10 పాఠశాలలు ఎంపికవగా బెండాలపాడు, రావికంపాడు, పోకలగూ డెంలోని రెండు పాఠశాలల పనులు మాత్రమే పూర్తయ్యాయి. మిగతా పాఠ శాలల్లో వంట షెడ్లు, విద్యుత్, మరుగు దొడ్లు పపులు పూర్తికాలేదు.

అమ్మఆదర్శ పథకంలో బాగంగా స్వల్ప మరమ్మతులకు ఎంపికైన 24 పాఠశాలల్లో ప నులు పూర్తికా వచ్చాయి.

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గంలోని కొన్ని పాఠ శాలలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గత ప్రభుత్వం మన ఊరు-మన బడి పథకం కింద మంజూరు చేసిన మరమ్మతు పనుల్లో కొన్ని ఇప్పటికీ పూర్తి కాలేదు. కొన్ని పాఠశాలల్లో మరుగు దొడ్ల నిర్మా ణం అసంపూర్తిగా ఉంది. తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మన ఊరు మన బడి పథకం కింద రూ.35లక్షలు మంజూరయ్యా యి. ఈ నిధులతో పాఠశాల భవనాలకు శాశ్వత మర మ్మతులు చేపట్టారు. కానీ మరుగుదొడ్ల నిర్మాణ పను లు అసంపూర్తిగా మిగిలాయి. వేంసూరు మండలంలో మన పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేశారు. మొద్దు లగూడెంలో విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలను మూసేశారు.



వేంసూరు మండలం మొద్దులగూడెంలో మూతపడిన పాఠశాల

మధిరటౌన్: మధిర నియోజకవర్గంలోని దాదాపు అన్ని ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా మరమ్మతులతో పాటు, అదనపు తరగతి గదులను నిర్మించారు. మధిర మండలం తొర్లపా డులోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ కూలేందుకు సిద్ధం గా ఉండగా పాఠశాల కూడా అధ్వానంగా ఉంది. బోన కల్ మండలంలోని గోవిందాపురం ప్రాథమిక పాఠశాల భవనం స్లాబు పెచ్చులూడి కూలేందుకు సిద్ధంగా ఉంది. ము దిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం గోడలు పగుళ్లువచ్చి ఉంది.



శిథిలావస్థలో ఉన్న తోర్లపాడు ప్రాథమిక పాఠశాల

అనారోగ్యంతో ఆర్టీసీ రిటైర్డ్ కండక్టర్ మృతి



వెంకటేశ్వర్లు (ఫైల్)

ఖమ్మం రూరల్, జూన్ 4(ఆంధ్ర జ్యోతి): ఖమ్మం రూరల్ మండలం, తల్లంపాడు గ్రా మా నికి చెందిన రిటైర్ట్ ఆర్టీసీ కండక్టర్ బొడ్లపాటి వెంకటే శ్వర్లు (80) అనారోగ్యంతో బుధవారం తెల్ల వారుజామున మృతిచెందారు. వెంకటేశ్వ ర్లుకు ఇద్దరు కుమారులు శ్రీనివాస్‌రావు, పూర్ణచంద్రరావు కుమార్తె రాణి ఉ న్నారు. ఆయన కుమారులిద్దరూ హైదరాబాదులోని ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయంలో జర్నలి స్టులుగా పని చేస్తున్నారు. వెంకటేశ్వర్లు మృతివార్త తెలియడంలో గ్రామస్థులు, బంధువులు ఆయన మృతదేహానికి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబసభ్యులు, బంధుమిత్రుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.

చేపల వేట కోసం అక్రమంగా నీళ్ల వెళ్లదీత..

» ఆందోళనలో రైతులు

వైరా, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసి పాలిటీ పరిధిలోని సోమవరం నల్లచెరువులోని సాగునీటిని చేపల వేట కోసం కాంట్రాక్టర్ అక్ర మంగా బయటకు వెళ్లదీసిన సంఘటన ఇది. మంగళ, బుధవారాల్లో చెరువులోని దాదాపు మూడున్నర అడుగులకుపైగా నీటిని తూము ద్వారా అక్రమంగా బయటకు తరలించారు. దాంతో రైతులు తీవ్ర అగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు పరిధిలోని 290ఎకరాల ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారింది. కొంతమంది కాంట్రాక్టర్ వద్ద కొంత మొత్తంలో డబ్బులు తీసుకొని అక్రమంగా సాగునీటిని బయటకు తరలించేందుకు సహకరించారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ నల్లచెరువులో కాంట్రాక్టర్ చేపపిల్లలు పోశారు. పదిరోజుల కిందట వైరాలో కురిసిన భారీ వర్షానికి చెరువు లోకి కొత్తగా నీరొచ్చి చేరింది. చెరువు నీటి మట్టం ఐదు అడుగులకు చేరుకుంది. ఇదే సమ యంలో చెరువులో చేపల వేటను కాంట్రాక్టర్ మొదలుపెట్టాడు. వర్షం కారణంగా చెరువులోకి భారీగా వరదనీరు వచ్చి చేరడంతో చేపల వేటకు అంతరాయం ఏర్పడింది. చెరువులో ఉన్న నీటిని బయటకు పంపిస్తే తప్ప చేపల వేట ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. దాంతో గ్రామాభివృద్ధి పేరిట కాంట్రాక్టర్ నుంచి కొంతమంది భారీ మొత్తంలో డబ్బులు తీసు కొని నీటిని బయటకు పంపించేం దుకు అండగా నిలిచారు. వారి అండదండలతో తూము ద్వారా అక్రమంగా మూడున్నర అడుగుల నీటిని బయటకు పంపించారు. దాంతో సాగునీరు మొత్తం వృథా అయింది. ఇప్పుడు ఈ చెరువులో రెండు అడుగులలోపు నీటిమట్టం మాత్రమే ఉంది. నీరు తగ్గిపోవ డంతో బుధవారం నుంచి సదరు కాంట్రాక్టర్ నల్లచెరువులో చేపల వేటను ప్రారంభించారు. సాగునీటిని అక్ర మంగా బయటకు తరలించిన చేపల కాంట్రా క్టర్, సహకరించిన వారిపై చర్యలు తీసుకోవా లని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై నీటిపారుదలశాఖ డీఈ పి.శ్రీనివాస్‌ను వివరణ కోరగా పూర్తి విచారణ చేసి చెరువులోని నీటిని అక్రమంగా తరలించిన విషయం నిర్ధారణ అయితే బాధ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సోమవరం నల్లచెరువు

'మూడు కూపన్లు..ఆరు ట్రాక్టర్లు' కథనంపై ఇంటలిజెన్స్ ఆరా?

బూర్గంపాడు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): బూర్గం పాడు మండల పరిధిలోని గోదావరి, కిన్నెరసాని వాగు నుంచి పగలు, రాత్రి తేడా లేకుండా దర్జాగా ఇసుక తవ్వకాలు సాగిస్తున్న ఘట నపై బుధవారం 'ఆంధ్రజ్యో తి'లో ప్రచురితమైన 'మూడు కూపన్లు..ఆరు ట్రాక్టర్లు!' కథనం చర్చనీయాసంగా మారింది. మండల పరిధిలో సాగిస్తున్న అభివృద్ధి. మాటున అక్రమం అనే విషయంపై మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమ తవ్వ కాలు అడ్డుకోవాల్సిన ఆదికారులు అక్రమార్కు లతో చేతులు కలపడంపై ప్రజలు మండిపడు తున్నారు. ఇదిలా ఉండగా 'మూడు కూపన్లు.. ఆరు ట్రాక్టర్లు!' కథనంపై ఇంటిలిజెన్స్ ఆధికా రులు సైతం బూర్గంపాడు మండలంలో విచా రణ చేపట్టి ఉన్నాతాధికారులకు నివేదిక సమ ర్పించినట్లు విశ్వసనీయ సమాచారం.



మూడు కూపన్లు.. ఆరు ట్రాక్టర్లు!

బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం

మండల అధ్యక్షుడే మధ్యవర్తి?

బూర్గంపాడు మండల పరిదిలో కొనసాగు తున్న అక్రమ రవాణా విషయంలో ఆదికారు లకు, ఇసుక మాఫీయాకు ఓ పార్టీ మండల అధ్యక్షుడు సైతం మధ్యవర్తిగా వ్యవహరించి నట్లు సమాచారం. బూర్గంపాడు మండల పరి దిలోని సారపాకకు చెందిన 11మంది ట్రాక్టర్ల యాజమానుల వద్ద నుంచి ఓ పార్టీ మండల అధ్యక్షుడు, అదే పార్టీకి చెందిన జిల్లా నాయ కుడు గత నెలలో ట్రాక్టరుకు రూ.పది వేల చొప్పున వసూలు చేసినట్లు వినికిడి. ఆ నగదు ను ఇరువురు నాయకులు కలిసి ఓ ఆధికారికి మాములు చెల్లించినట్లు ఓ ట్రాక్టరు యాజమా నికి 'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురావడం విశేషం. ఇకనైనా ఆదికారులు స్పందించి అవినీ తికి పాల్పడుతున్న ఆదికారులపై చర్యలు తీసుకుని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయా లని ప్రజలు వేడుకుంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

ఖమ్మం రూరల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్‌క్రాస్ రోడ్డులో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన కోసూరి అప్పారావు తన కుమార్తె బృంద (4)తో కలిసి ఏదులాపురం క్రాస్‌రోడ్డులోని ఓ టీస్టాల్ వద్దకు వెళ్లాడు. అదే సమయంలో ఏదులాపురానికి చెందిన కృష్ణ అదే టీస్టాల్ వద్ద ఆటోను ఆపి అందులోనే కూర్చున్నాడు. అప్పారావు తన కుమార్తెను ఆటోలో కూర్చో బెట్టి టీ తెచ్చేందుకు దుకాణంలోకి వెళ్లాడు. అదే సమయంలో వరంగల్ వైపు నుంచి ఖమ్మం వస్తున్న ఓ లారీ అతివేగంగా వచ్చి రోడ్డు పక్కన ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టింది. ఆటోలో కూర్చున్న చిన్నారి బృంధ కృష్ణలకు తీవ్ర గాయాలైయ్యాయి.

వారిని స్థానికులు వెం టనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. చికిత్స పొందుతు చిన్నారి బృంద మృతి చెందినది. జరిగిన సంఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఖమ్మంఖానాపురంహవేలి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరానికి చెందిన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివ రాల ప్రకారం నగరంలోని రమణగుట్ట ప్రాంతానికి చెందిన వట్టికూడి సందీప్, జూబ్లీపుర ప్రాంతా నికి చెందిన బంక కస్తూరి ఒకరినొకరు ప్రేమించు కున్నారు. వీరి ప్రేమను అబ్బాయి తరుపు తల్లిదం డ్రులు ఒప్పుకోగా, అమ్మాయి తల్లి పెళ్లికి నిరాకరించిందని, దీంతో కుటుంబ సభ్యులు పెళ్లికి ఒప్పుకో కపోవటంతో మనోవేదనకు గురై కస్తూరి ఇటీవల ఆత్మహత్య చేసుకుంది. దీంతో అమ్మాయి తరుపు బంధువుల వేధింపులు తాళలేక బుధవారం సందీప్ యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పి చికిత్స చేయిస్తున్నారు. కాగా సందీప్ ఆత్మహత్యాయత్నానికి అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువులే కారణమని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ఎటు వంటి కేసు నమోదు కాలేదని తెలిసింది.

కారు, బైక్ ఢీ: ఒకరికి తీవ్రగాయాలు

వైరా, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గరికపాడు గ్రామంలో బుధవారం కారు, ద్విచక్రవా హనం ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా గంపలగూ డెం మండలం సత్యాలపాడుకు చెందిన ద్విచక్రవాహన చోదకుడు పోలిశెట్టి వెంకటేశ్వర్లుకు ఈ ప్ర మా దంలో గాయాలయ్యాయి. గరికపాడులో ఎదురెదురుగా కారు, ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. దాంతో ద్విచక్రవాహన చోదకుడైన వెంకటేశ్వర్లుకు తీవ్రగాయాలయ్యాయి. 108లో ఖమ్మం తరలించారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

విప్లవ పార్టీల ఐక్య సదస్సు ● మావోయిస్టులతో శాంతి చర్యలు జరపాలని డిమాండ్

ఇల్లెందు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ లపై కేంద్ర ప్రభుత్వ హత్యాకాండను తక్షణమే ఆపాలనీ, ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని విప్లవ పార్టీల ఐక్య సదస్సు డిమాండ్ చేసింది. ఇల్లెందులో బుధవారం ఆదివాసీలపై మావో యిస్టులపై జరుగుతున్న హత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వం సీజ్ ఫైరింగ్ ప్రకటించి మావోయి స్టులతో శాంతి చర్చలు జరపాలని, జీవించే హక్కును పోరాడే హక్కును కాల రాస్తున్నారని నిరసిస్తూ, సదస్సు జరిగింది. ఈ సదస్సు లో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయ కులు కే విశ్వనాథ్. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ ఎంఎల్ కేంద్రకమిటి నాయ కులు ప్రసాద్ ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశ సంపదను స్వాహా చేస్తున్నారనీ ఆరోపించారు. ఆదివాసీలను అడవుల నుంచి ఖాళీ చేయిం చేందుకు అక్కడ జీవిస్తున్న ఆదివాసి, గిరిజన గ్రామాలను తగులబెడుతు వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తున్నాయని ఆరోపించారు. సదస్సులో న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మూడే మల్లేశం తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెల్తూర్ సదానందం ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌కె మదర్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుమ్మడి

తండ్రి కర్మకాండలకు ముందురోజే కొడుకు మృతి

» బ్రెయిన్‌స్ట్రోక్‌తో చనిపోయిన హెచ్‌ఎం వెంకటకృష్ణ ప్రసాద్ » నివాళులర్పించిన కలెక్టర్, డీఈవో



వెంకట కృష్ణప్రసాద్ (ఫైల్)

ఖమ్మంఖానాపురంహవేలీ, జూన్ 4(ఆంధ్ర జ్యోతి): తెల్లారితే తండ్రికి కర్మ కాండలు నిర్వహించాల్సిన కుమారుడు బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడు. ఈ విషాధ ఘటన ముదిగొండ మండలంలో జరి గింది.

ముదిగొండ మండలం చిరుమర్రి జిల్లా పరిషత్ పాఠశాల గెజిటెడ్ ప్రధా నోపాధ్యాయుడు నల్లగట్ల వెంకట కృష్ణప్ర సాద్(54) బుధవారం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు మూడు రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు నగ రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పి చికిత్స అందిస్తు న్నారు. కాగా బుదవారం ఉదయం బ్రెయిన్ స్ట్రోక్ రావ టంతో మృతి చెందాడని సహచర ఉపాధ్యాయులు తెలి పారు. మృతునికి భార్య జ్యోతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రధానోపాధ్యాయుడు వెంకట కృష్ణ ప్రసాద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డీఈవో సత్యనారాయణ మామిళ్లగుడెంలోని ఆయన నివాసానికి వెళ్లి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుబూతి తెలిపారు. పలువురు ప్రధానోపాధ్యా యులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మృతదేహం వద్ద నివాళ్లి అర్పించారు.

నేడు తండ్రి కర్మకాండలు

ఈ నెల 26న వెంకట కృష్ణ ప్రసాద్ తండ్రి నల్లగట్ల సీతారామయ్య (93) మృతి చెందారు. ఆయన కర్మకాండలు మధిర మండలం జిలుగుమాడులో గురువారం నిర్వహిం చేందుకు ఆయన కుమారులు వెంకట సత్యప్రసాద్, వెంకట కృష్ణప్రసాద్ ఏర్పాట్లు పూర్తి చేశారు.కాగా బుధ వారం ఉదయం వెంకట కృష్ణప్రసాద్ బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందటంతో ఆ కుటుంబంలో గ్రామంలో విషాదఛా యలు అలముకున్నాయి. తండ్రి ఖర్మ కాండలు చేయవ ల్సిన ఒక్క రోజు ముందు కుమారుడు మృతి చెందటంతో ఆ కుటుంబ సభ్యుల ఆవేదన, దు:ఖాన్ని చూసి పలు వురు దు:ఖాన్ని ఆపుకోలేక కంటతడి పెట్టారు.



పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి: ఏఐయూకేఎస్

ఖమ్మం సంక్షేమవిభాగం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పంటలు, ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవటంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని, రైతుల ఆర్థిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా రెవెన్యూ అధికారికి నాయకులు వినతిపత్రం అందించారు. ఖమ్మం, వైరా, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్‌లో రైతులు పంటలను కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచుకున్నారని, ఇప్పుడు అద్దెలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని, వారిని ఆదుకోవాలని కోరారు.

శ్రీ చైతన్య విద్యార్థినికి బంగారు పతకం



గవర్నర్ నుంచి బంగారు పతకాన్ని అందుకుంటున్న అయేషా

ఖమ్మం రూరల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్లు పరిధిలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థిని షేక్ ఆయేషా బేగం 2020-24 సంవత్సరానికి హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో బుధవారం జరిగిన 13వ స్నాతకోత్సవంలో గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, వీసీ కిషన్ కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా జేఎన్టీయూ(హెచ్) కాలేజీల్లో బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్‌గా గోల్డ్ మెడల్ అందుకుంది. విద్యార్థినిని ప్రిన్సిపాల్ డా. ఎస్ మురళీ కృష్ణ, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ డాక్టర్ సాయిగీతిక, డైరెక్టర్ శ్రీ విద్య, సుదర్శన్‌రావు, కృష్ణప్రసాద్, రాజేష్ అభినందించారు.

అంతర పంటలతో అధిక లాభాలు

- ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి మధుసూదన్



రైతులతో మాట్లాడుతున్న ఉద్యాన అధికారి

ఖమ్మం వ్యవసాయం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): పామాయిల్ సాగులో అంతర పంటగా వక్క, కోకో, మునగ, సుగంధ పంటలు సాగు చేసుకోవచ్చని, ఒకేసారి నాలుగు రకాల ఆదాయాలను పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎంవీ మధుసూదన్ తెలిపారు. బుధవారం రఘునాథపాలెం మండలంలోని బాలపేట గ్రామంలో మానుకోండ రాధ కిషోర్ ఆయిల్‌పామ్ తోటలో రైతుల ముఖాముఖీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మానుకోండ రాధ కిషోర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి కొంగర వెంకటేశ్వరరావు , సత్తుపల్లి అభ్యుదయ వక్క రైతు సయ్యాద్ భాజీ, ఉద్యాన అధికారి నగేష్, గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు రామకృష్ణ, చంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'విశ్వకర్మ పథకాన్ని అమలు చేయాలి'

ఖమ్మం మార్కెట్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని బుధవారం డీఆర్‌వో పద్మజకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వినతిపత్రం అందించారు. పథకం అమలులో అలసత్వం లేకుండా సంబంధిత అధికారులతో నిత్యం పర్యవేక్షణ జరపాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుబ్బారావు, నర్సింహరావు, రవి, చంద్రశేఖర్, నరేష్, భద్రం తదితరులు ఉన్నారు.

నేడు రమా సత్యనారాయణ స్వామి కల్యాణం

ఖమ్మం ఖానాపురంహవేలి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): నగరంలోని సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి ఆలయంలో గురువారం సీతారాముల కల్యాణం, రమా సత్యనారాయణ స్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉప ప్రధాన అర్చకుడు ఎస్‌బీ కృష్ణమాచార్యులు, ఆలయ ఈవో వీవీ నరసింహారావ తెలిపారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పొంగులేటి



కూసుమంచిలో వాలీబాల్ ఆడుతున్న మంత్రి పొంగులేటి

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కూసుమంచి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): విద్య, వైద్య రంగాలకు ప్రజాప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కూసుమంచిలోని తన క్యాంపుకార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన 350 మంది లబ్ధిదారులకు రూ.1.05 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతు నిరుపేదలకు అండగా ఉంటూ ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ ఇళ్లు ఇస్తామని మోసం చేసిందని తెలిపారు. ప్రజాప్రభుత్వంలో అర్హులందరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు వివరించారు. అర్హులకు రేషన్ కార్డుల మంజూరీ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి వివరించారు.

కళాశాల భవన నిర్మాణానికి రూ.5.50 కోట్లు

కూసుమంచిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.5.50 కోట్లు మంజూరీఅయ్యాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈమేరకు పాత హైస్కూల్ ప్రదేశంలో నిర్మించాలని ప్రతిపాదించగా అట్టి స్థలాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. వెంటనే పాత భవనాన్ని కూల్చి, కొత్త భవనాన్ని నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఈసందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇదే ప్రాంగణంలో కొనసాగుతున్న ఫైర్ స్టేషన్‌కు నూతన స్థలాన్ని కేటాయిస్తామని మంత్రి తెలిపారు. కూసుమంచిలో పోలీస్‌స్టేషన్ నూతన భవనం అవసరమని ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి మంత్రి దృష్టికి తీసుకరాగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

గట్టుసింగారం రూ.24లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చేగొమ్మలో పాఠశాలలో రూ.13లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. గైగొళ్లపల్లిలో రూ.2.50కోట్లతో బచ్చోడు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాలేరులో ఎస్టీ సబ్‌ప్లాన్‌తో రూ. 24 లక్షలతో సీసీ రోడ్లు, పాఠశాల అదనపు గదులను నిర్మాణాలను ప్రారంభించారు. నాయకన్ గూడెం- పాలేరు మధ్య అలుగుల ప్రాంతంలో రూ.90లక్షలతో బీటీ రహదారి మరమ్మతు పనులను ప్రారంభించారు. పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలుశాఖల అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేనూ వాలీబాల్ ఆడుతా..

ఏరా పిల్లలూ వాలీబాల్ ఆడుతున్నట్లున్నారు.. నేనూ ఆడుతా.. నాకూ ప్లేస్ ఇవ్వండి .. అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాసేపు ఆట ఆడి ఆటవిడుపు పొందారు. బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించిన మంత్రి గైగొళ్లపల్లి-బచ్చోడు గ్రామల మధ్య బీటీరహదారి పనుల ప్రారంభోత్సవానికి వెళుతు, మార్గమధ్యలో నర్సింహులగూడెం వద్ద విద్యార్థులు వాలీబాల్ ఆడుతుండగా చూసి మంత్రి కాన్వాయ్‌ను కొద్దిసేపు ఆగారు. ఈసందర్భంగా నేనూ ఆడుతా.. ప్లేస్ ఇవ్వండంటూ బాల్ తీసుకొని కొద్దిసేపు వారితో కలిసి ఆట ఆడారు. అనంతరం వారితో ముచ్చటించారు. కూసుమంచిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేశామని, పదో తరగతి పూర్తిచేసుకున్న పిల్లలు అందులో నాణ్యమైన విద్యకోసం అందులో చదువుకోవాలని కోరారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, వాటికి బానిస కావొద్దని సూచించారు. ఎవరైన విక్రయించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

రెవెన్యూ సదస్సులకు రైతుల నుంచి స్పందన



దరఖాస్తులు స్వీకరిస్తున్న డీటీ

తిరుమలాయపాలెం, జూన్4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు రైతు లు భారీ ఎత్తున పాల్గొని వివిధ సమస్యలపై దరఖాస్తులు అందించారు. బుధవారం బచ్చోడు, తిరుమలాయపాలెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తిరుమలాయపాలెంలో 51, బచ్చోడులో 101 మంది రైతులు దరఖాస్తులు చేశారు. ఈసందర్భంగా తిరుమలాయపాలెంలో తహసీల్దార్ లూథర్ విల్సన్ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన ఏదైనా భూ సమస్యలుంటే దరఖాస్తు చేస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డీటీ సుధీర్, ఆర్‌ఐ లక్ష్మణ్, వీరయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకురాలు సంపూర్ణకు నివాళులు

తిరుమలాయపాలెం, జూన్4 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ గ్రామానికి చెందిన ఏఎంసీ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీనాయకుడు నల్లమల ప్రసాద్ సతీమణి సంపూర్ణకు వివిధ పార్టీల నేతలు గురువారం ఘననివాళులర్పించారు. ఆమె ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బి.హరినాథ బాబు, వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, బెల్లం శ్రీను, రామారావు, రాధాకృష్ణ నివాళులర్పించారు.

భూ భారతిలో వచ్చిన దరఖాస్తులు 3,224

- ప్రభుత్వ భూమికి అర్హులుగా 77మంది
- తిరస్కరణకు గురైన 1,760 సాదాబైనామా దరఖాస్తులు
- నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు

నేలకొండపల్లి, జూన్4 (ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టం కింద సమస్యల పరిష్కారం కోసం రైతులు చేసుకున్న దరఖాస్తుల్లో చట్టంలో అవకాశం లేని 1,760 సాదాబైనామా దరఖాస్తులను తిరస్కరించినట్లు, 77మందిని ప్రభుత్వ భూములకు అర్హులుగా గుర్తించినట్లు నేలకొండపల్లి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు చెప్పారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. నేలకొండపల్లి మండలాన్ని రాష్ట్రంలోనే తొలుత పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించిన నాలుగు మండలాల్లో ఒకటిగా ప్రకటించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత నియోజకవర్గం పాలేరులో మండలం కావటంతో అధికారులు అత్యంత జాగ్రత్తగా భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు పనులను నిర్వహించారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షణ జరపటంతో పాటుగా జిల్లా కలెక్టర్ సైతం మండలంలో ఏప్రిల్ 17నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన భూ భారతి అవగాహనా సదస్సులను పర్యవేక్షించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి సైతం సుర్దేపల్లిలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని చట్టం గురించి రైతులకు వివరించారు.

దరఖాస్తుల పరిశీలన.. క్షేత్రస్థాయిలో అమలు

రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఐదు బృందాలుగా ఏర్పడిన రెవెన్యూ అధికారుల బృందాలు క్షుణ్ణంగా పరిశీలించాయి. దరఖాస్తులను పరిశీలించటంతో పాటుగా జూన్2వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి సాధ్యమైన మేరకు పరిష్కరించాయి. తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం పాసు పుస్తకంలో ఉన్న భూమి కంటే ఎక్కువగా ఉన్న భూమిని సరి చేయటానికి అవకాశం లేకపోవటంతో



నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు

970 దరఖాస్తులను తిరస్కరించినట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 102 మందికి ప్రభుత్వ భూములను ఇవ్వటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్ఎస్సార్‌లో 86 దరఖాస్తులను సర్వే నిర్వహించామని, 33దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశామన్నారు. 11.10.2020 నుంచి 10.11.2020 వరకు సాదా బైనామాలకు దరఖాస్తు చేసుకోవటానికి ప్రభుత్వం గడువు ఇవ్వటంతో గడువు తర్వాత వచ్చిన వాటిని తిరస్కరించినట్లు చెప్పారు.

భూభారతిపై అవగాహన పెంచుకోవాలి

రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని తహసీల్దార్ రైతులకు సూచించారు. మారిన పరిస్థితుల దృష్ట్యా భూముల అమ్మకాలు, కొనుగోళ్లలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో భూముల ధరలు తక్కువగా ఉన్న సమయంలో నోటి మాట ద్వారా, చిన్న కాగితం ముక్కపై రాసుకున్నప్పటికీ చెల్లిందన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో భూములకు రెక్కలు రావటంతో అమ్మకాలు, కొనుగోళ్లు పక్కాగా రిజిస్ట్రేషన్ మాత్రమే చేయించుకుంటేనే సురక్షితమన్నారు.

ర్యాంకుల రారాజు 'న్యూవిజన్'

ఖమ్మం ఖానాపురం హవేలీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలతో పాటు జేఈఈ మెయిన్, ఎప్‌సెట్, ఇంటర్, పదోతరగతి ఫలితాలలో ర్యాంకుల రారాజు న్యూవిజన్ కళాశాల నిలిచింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కళాశాలకు చెందిన విద్యార్థి పేరాల ప్రణవ్ ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా 497వ ర్యాంక్‌తోపాటు, కేటగిరీలో అజ్మీర రోషిక్ మణిదీప్ ఆల్‌ఇండియా 5వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా వారు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం, తల్లితండ్రుల ప్రోత్సాహంతోనే ర్యాంకులు సాధించాగలిగామని అన్నారు. కళాశాల ఇచ్చిన ప్రణాళికబద్ధమైన శిక్షణతోనే ఈ ర్యాంక్‌లు సాధించగలిగామన్నారు. ప్రణవ్ రానున్న రోజుల్లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్‌గా స్థిరపడాలని, రోషిక్ మణిదీప్ ఏరోనాటికల్ ఇంజనీర్‌గా స్థిరపడాలని ఉందని తెలిపారు. కళాశాల చెర్మన్



ఆలిండియా ర్యాంకులు సాధించిన ప్రణవ్, మణిదీప్‌ను అభినందిస్తున్న న్యూవిజన్ కళాశాల చైర్మన్ ప్రసాద్

ప్రసాద్, అధ్యాపకుల, ప్రోత్సాహం మరువలేదని తెలిపారు. ఇంత మంచి ర్యాంక్‌లు రావటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

విపత్తులపై ఎన్డీఆర్ఎఫ్ అవగాహన

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని విపత్తులపై మున్నేరు పరివాహకంలోని ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించటం ద్వారా నష్ట ం తగ్గుతుందని నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎన్డీఆర్ఎఫ్) కమాండర్ గౌతమ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బలగాలు బుధవారం ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతంలోని వైద్య ఆరోగ్యశాఖ, అంగన్వాడీ, ఇతర ప్రభుత్వశాఖల క్షేత్రస్థాయి సిబ్బందితో పాటుగా కేఎంసీ డీఆర్ఎఫ్ బృందాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కమాండర్ గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ 20రోజుల పాటు మున్నేరు పరివాహకంలోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. వరదలు వచ్చిన సమయంలో ప్రజల్ని రక్షణతో పాటుగా స్వీయరక్షణపై అవగాహన కల్పించారు. కొంతమంది యువకులకు ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఏఎంసీ ఆహ్మద్ షఫీ ఉల్లా పాల్గొన్నారు.



అధికారులతో కేఎంసీ డీఆర్ఎఫ్ బృందం

● నగర పాలక సంస్థలోని డీఆర్ఎఫ్ బృందాల సామర్థ్యంపై చర్చ మొదలైంది. బృందాల ఏర్పాటు సమయంలో వృత్తిపరమైన వ్యాయామ, ఇతర శిక్షణలు ఇచ్చారు. ఇటీవల కొంతమందిని నేరుగా ఎంపిక చేశారు. వారిలో కంటి చూపు సరిగా లేని వారు, కనీసం ఈత రాని వారు సగానికి పైగా ఉన్నారనే విమర్శలు వస్తున్నాయి.

రైతుబజార్‌ల సందర్శన



మార్కెట్‌లో కొనుగోళ్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ఖమ్మం మార్కెట్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బ్యాంక్‌కాలనీ, నూతన బస్టాండ్ వద్ద గల సమీకృత రైతుబజార్‌లను బుధవారం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. మార్కెట్ ఆవరణలో తిరుగుతూ కొనుగోళ్లను పరిశీలించారు. దుకాణాల అద్దెల వసూలు, మౌలిక వసతల కల్పనపై మార్కెటింగ్ శాఖాదికారులను అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ల పనితీరు, పరిశుభ్రతపై దృష్టి పెట్లాని సూచించారు. కార్యక్రమంలో డీఎంవో అలీం, రైతుబజార్ పర్యవేక్షకులు శ్వేత, పద్మ, శివరామక్రిష్ణ తదితరులు ఉన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్

'సిటిజన్' బ్రాంచ్‌ల పనితీరుపై హర్షం

- సొసైటీ చైర్మన్ పీఆర్‌వీపీఎస్ రాజు

ఖమ్మం గాంధీ చౌక్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ ఖమ్మం బ్రాంచి సభ్యుల సమావేశం వైరా రోడ్‌లోని పసుమర్తి ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సొసైటీ చైర్మన్ పీఆర్ వీపీఎస్ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ ఎం నరేంద్రకుమార్ హాజరయ్యారు. చైర్మన్ రాజు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా సొసైటీలో జరిగిన మార్పులను వివరించారు. మొత్తం 42 బ్రాంచీల పనితీరు నిర్వహణ, సభ్యుల సహకారం గురించి చైర్మన్ కొనియాడారు. మేనేజింగ్ డైరెక్టర్ ఎం నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ రూ4500 కోట్ల వ్యాపారం నిర్వహించిందని అన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది సాయిబాబు, కె. సైదేశ్వరరావు, టి ప్రమోద్‌కుమార్, కే రాజేష్, రాంగోపాల్, మహేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలి: బుగ్గవీటి

నేలకొండపల్లి, జూన్4 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకు చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్న యువతను దారి మళ్లించి సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా డీవైఎఫ్ఐ చేపట్టిన సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని, సైకిల్ యాత్రకు యువత మద్దతుగా నిలవాలని సీపీఎం పాలేరు ఇన్‌చార్జ్ బుగ్గవీటి సరళ పిలుపునిచ్చారు. బుధవారం నేలకొండపల్లిలోని రావెళ్ల భవన్‌లో పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో సరళ పాల్గొన్నారు. ఈసందర్భంగా సరళ మాట్లాడుతూ జీవనోపాధి లేక యువత పెడ మార్గాలు పడుతోందని అన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారుతున్నారని సరళ ఆవేదన వ్యక్తం చేసారు. మాదక ద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి లాంటి చెడు వ్యసనాలపై డీవైఎఫ్ఐ చేసే పోరాటంలో యువత కదిలి రావాలన్నారు. ఈనెల 9న జాతీయ కార్మిక సంఘాలు, ఇతర ప్రజా సంఘాలు జరుప తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సరళ పిలుపునిచ్చారు. గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చా నర్సింహరావు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, బలుసు ప్రమీల, పెద్దిరాజు నర్సయ్య, యరదేశి నర్సింహారావు, యడ్ల తిరుపారావు, మందడపు మురళీకృష్ణ, కూరపాటి ప్రసాద్, సామాల మల్లికార్జునరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బుగ్గవీటి సరళ

11న భూముల కౌలు వేలం

నేలకొండపల్లి, జూన్4 (ఆంధ్రజ్యోతి): నేలకొండపల్లిలోని ప్రసిద్ధ శ్రీరాజ గోపాలస్వామివారి ఆలయ భూముల బహిరంగ కౌలు వేలం ఈనెల 11న ఉదయం 11గంటలకు దేవాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీకాంత్ బుధవారం ఓప్రకటనలో తెలిపారు. కౌలు బహిరంగ వేలం విషయమై కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. దేవాలయానికి ఉన్న ఎ13.కుం.25లకు సంబంధించి మూడు సంవత్సరాలకు కౌలు వేలం నిర్వహించనున్నట్లు ఈవో ప్రకటనలో తెలిపారు. బహిరంగ కౌలు వేలంలో పాల్గొనదలచిన రైతులు రూ.50వేలను డిపాజిట్‌గా చెల్లించాలన్నారు. వేలంలో పాల్గొనే రైతులు దేవాలయ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. దేవాలయానికి బకాయిలున్న వారు వేలంలో పాల్గొనటానికి అనర్హులన్నారు. కౌలు వేలంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని బహిరంగ వేలంను విజయవంతం చేయాలని కోరారు.

అథ్లెటిక్స్ క్రీడాకారులకు అభినందన

ఖమ్మం స్పోర్ట్స్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఈనెల 1న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తా చాటి పతకాలు సాధించారు. సర్దార్ పటేల్ స్టేడియంలోమ నిత్యం సాధన చేసే క్రీడాకారులు బాలికల విభాగంలో భవిత 300 మీటర్ల పరుగు పోటీలో రజత, లాంగ్‌జంప్‌లో స్వర్ణ పతకాలు సాధించగా, రుత్విక లాంగ్ జంప్‌లో, 60 మీటర్ల పరుగు పోటీలో రెండు కాంస్య పతకాలు, లోహిత 200 మీటర్ల పరుగు పోటీలో స్వర్ణ, 60 మీటర్ల పరుగు పోటీలో రజత, లాస్యశ్రీ 200 మీటర్ల పరుగు పోటీలో రజత, 60 మీటర్ల పరుగు పోటీలో కాంస్య పతకాలు సాధించారు. బాలుర విభాగంలో ఉపేక్షిత్ 60 మీటర్ల పరుగు పోటీలో కాంస్య, లాంగ్‌జంప్‌లో స్వర్ణ, వరుణ్ 300 మీటర్ల పరుగు పోటీలో స్వర్ణ, 60 మీటర్ల పరుగు పోటీలో రజత పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను డీవైఎస్‌వో సునిల్‌రెడ్డి, అథ్లెటిక్స్ కోచ్ గౌస్, అథ్లెటిక్ సంఘం జిల్లా కార్యదర్శి షఫీక్ అహ్మద్‌లు అభినందించారు. భవిష్యత్ పోటీలలో రాణించి ఖమ్మం జిల్లాకు ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

విజయ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామి

ఖమ్మం ఖానాపురం హవేలీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గాంధీగంజ్ లోని విజయ గణపతి ఆలయంలో ఏక త్రింశతి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పంచామృతములతో అభిషేకం, అలంకరణ దర్శనం, విశేష అష్ట ద్రవ్య లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలో త్రీటౌన్ కాంగ్రెస్ నాయకులు యర్రం బాలగంగాధర్ తిలక్ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

50 వసంతాల.. జూనియర్ కళాశాల

- స్వర్ణోత్సవాలకు సిద్ధమవుతున్న మధిర జూనియర్ కళాశాల
- ఈనెల 8న కార్యక్రమం నిర్వహణ

మధిరటౌన్, జూన్4(ఆంధ్రజ్యోతి): ఎంతో పేరు ప్రఖ్యాతలు, ఎందిరికో మార్గదర్శి, మరెందరో భవిష్యత్తును తీర్చి దిద్దిన మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ సంబరాలకు ముస్తాబవుతుంది. మధిరలో 1969-70 విద్యా సంవత్సరం లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ నాలుగు గ్రూపులతో ఒక్కో సెక్షన్‌కు 40 మంది విద్యార్థులతో ప్రారంభమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల 55 ఏళ్లపాటు ఎందరికో విద్యాబుద్దులు నేర్పింది. చదువుకున్న ప్రతి విద్యార్థికి ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చిన కళాశాల మళ్లీ నేడు అందరిని ఒకే వేదిక మీదకు చేర్చి ఆనాటి స్మృతులను నెమర వేసుకునేందుకు ఈనెల 8న స్వర్ణోత్సవ సంబురానికి ముస్తాబు అవుతుంది. ఈ 55 ఏళ్లలో దాదాపు 11వేల మంది విద్యార్థులు తమ ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్నారు. 1969-71 మొట్ట మొదటి బ్యాచ్ విద్యార్థి బి. వెంకటేశ్వర్లు మహారాష్ట్ర లోని ప్రఖ్యాత వ్యవసాయ విశ్వవిద్యాలయం అయిన వసంతరావు నాయక్ మరట్వాడ కృషి విద్యాపీఠ్ కు వైస్ ఛాన్సలర్‌గా పనిచేయగా, మధిర పట్టణానికే చెందిన మరో విద్యార్థి గడ్డమణుగు చంద్రమౌళి భారతరత్న అబ్దుల్‌కలాం తో కలిసి ఆకాష్ క్షిపణి రూపకల్పన లో కీలకంగా వ్యవహరించారు. హైదరాబాద్ లోని ప్రఖ్యాత గాంధీ ఆసుపత్రికి సూపరింటెండెంట్ గా పనిచేసి కరోన సమయంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడి నేడు ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రాజారావు మధిర కళాశాల విద్యార్థి కావడం గర్వకారణం. ఎన్పీడీసీఎల్‌లో జీఎం గా పనిచేసిన వంగూరి మోహనరావు కూడా ఈ కళాశాల విద్యార్థి కాగా ఇంకా ఎంతో మంది దేశ విదేశాల్లో స్థిరపడి రాణిస్తున్నారు.



మధిరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

చరిత్రలో నిలిచి పోయేలా ఉత్సవాలు

మధిరటౌన్,జూన్4(ఆంధ్రజ్యోతి): మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు చరిత్రలో నిలచి పోయేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం మధిర లోని సితార హోటల్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాల స్వర్ణోత్సవాలు ఒక మరపురాని ఘట్టంగా నిలిచేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివిధ కమిటీలు వేసుకుని కళాశాల పూర్వ విద్యార్థులు గత నెల రోజులుగా నిర్విరామంగా పని చేస్తున్నారని అన్నారు. జూన్ 8న ఈ వేడుకలు వైభవంగా నిర్వహించనున్నామని అన్నారు. స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అద్దంకి విప్లవ కుమార్, బెజవాడ రవి, రంగిశెట్టి కోటేశ్వరరావు, మల్లాది వాసు, కల్యానం వెంకటేశ్వరావు, మక్కెన నాగేశ్వరరావు, వంకాయలపాటి శంకర్‌రావు, రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విప్లవ్‌కుమార్

బాధ్యత కలిగిన విద్యార్థులు

- కర్నాటి రామ్మోహనరావు, కళాశాల పూర్వ ప్రిన్సిపాల్



మధిర కళాశాలలో 90శాతం మంది గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థులు కావడం తాను కూడా అదే నేపథ్యం నుంచి రావడం విద్యార్థులు కూడ గురువుల పట్ల వినయ విధేయతతో ఉండటం బోధనలో ఎటువంటి ఇబ్బందులు కలగలేదు. గ్రామీణ విద్యార్థులకు వారికి అర్థమయ్యే భాషలో బోధించడం కూడా వారు చదువుల్లో రాణించేందుకు దోహదం చేసింది. తాను 1973 నుంచి 73 వరకు జీవ శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేయడం 1987 నుంచి 90 వరకు మళ్లీ 2000 నుంచి 2005 వరకు కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేయడం తనని విద్యార్థులకు దగ్గర చేసింది. మళ్లీ స్వర్ణోత్సవ సంబురంలో అందిరినీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది.

గొప్ప అనుభూతులు మిగిల్చింది

బండి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఛాన్సలర్



మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మొట్ట మొదటి బ్యాచ్ విద్యార్థిని కావడం ఆనందంగా ఉంది. అప్పుడే కట్టిన కాలేజీ రూములు, ఆహ్లాదకరమైన వాతావరణం, మంచి విద్యాబోధన జీవితంలో గొప్ప అనుభూతులను మిగిల్చింది. కళాశాలకు వచ్చేందుకు అసలు రవాణా సదుపాయాలే లేని ఆ రోజుల్లో కష్టపడి చదువుకోవడంతో పాటు నేర్పిన క్రమశిక్షణ జీవితంలో ఎదిగేందుకు తోడ్పడింది. ఆరోజు తనతో పాటు చదువుకున్న వాళ్లు ఎలా ఉన్నారో చూసేందుకు ఆసక్తిగా ఉంది.

ఉత్తమ విద్యాబోధనే ఈ స్థితిలో నిలిపింది

- గడ్డమణుగు చంద్రమౌళి, డీఆర్డీవో రిటైర్డ్ సైంటిస్ట్, ఆకాష్ క్షిపణి రూపశిల్పి



తాను కళాశాల 1974-76 బ్యాచ్ ఎంపీసీ విద్యార్థిని, కళాశాల అధ్యాపకులు అందించిన ఉత్తమ విద్యాబోధనే నన్ను డీఆర్డీవోలో సైంటిస్ట్ గా ఎదిగేందుకు ఉపయోగపడింది. ఇంటర్మీడియట్‌లో కళాశాల ఫస్ట్‌తో పాటు జిల్లా మొదటి ర్యాంకు రావడంతో ఆర్ఈసీ వరంగల్‌లో సీటు వచ్చింది, డీఆర్డీవోలో సైంటిస్ట్‌గా అబ్దుల్ కలాంతో కలి సి పనిచేసి ఆకాశ్ క్షిపణి రూపొందించడంలో భాగస్వామి కావడం సంతోషంగా ఉంది. ఈ రోజు అదే క్షిపణి ఆపరేషన్ సిందూర్ లో ఎంతో అద్భుతంగా పని చేయడం ఇదంతా జరగటానికి మధిర కాలేజీలో ఏర్పడిన పునాదే. మళ్లీ పూర్వ విద్యార్థులను కలుసుకునే గొప్ప అనుభూతి కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా.

పేదల ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

- ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి

సత్తుపల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): పేద వారి సొంత ఇంటి కలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నెరవేరుస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. బుధవారం ఆమె సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలోని 1, 2, 3, 4, 17 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో మొదటి విడతగా 3,500 ఇళ్లు మంజూరయ్యాయని అన్నారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ నరసింహ పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పతకాల ఆవిష్కరణ

సత్తుపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే రాగమయి కాంగ్రెస్ పార్టీ పతకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, నాయకులు పాల్గొన్నారు.

పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

- అడిషనల్ డీసీపీ ప్రసాదరావు

కల్లూరు/బోనకల్/కొణిజర్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) పశువుల అక్రమ రవాణా నిం్రతణ కోసం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టలను బుధవారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు జిల్లాలోని కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల హనుమాతండా, బోనకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పాలడుగు, కొణిజర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో గల బస్వాపురం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ చెక్‌పోస్టల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆయన పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సరైన పత్రాలను వాహనదారులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.



హనుమాతండా వద్ద పోలీస్ చెక్‌పోస్టను తనిఖీ చేస్తున్న అడిషనల్ డీసీపీ ప్రసాదరావు

ప్రజల మనిషి మదన్‌లాల్

కారేపల్లి, జూన్4(ఆంధ్రజ్యోతి): వైరా మాజీ ఎమ్మెల్యే ప్రజల మనిషిగానే ప్రజల మధ్యన పనిచేసిన రాజకీయ నాయకుడు అని ఎలువురు వక్తలు కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలో వైఎస్ఎన్ గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.



మదన్‌లాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కాకరపల్లిలో మంత్రి తుమ్మల పర్యటన

సత్తుపల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి మండలం కాకర్లపల్లిలో ముత్యాలమ్మ ఆలయం, బొడ్రాయి ప్రతిష్ఠలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. బుధవారం ఆయన కాకర్లపల్లిలో ఆలయం పున ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయల మర్యాదలతో మంత్రి తుమ్మలకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల

సరిహద్దు చెక్‌పోస్టులపై ప్రత్యేక నిఘా: డీఏవో



రైతులకు విత్తనాలు అందిస్తున్న డీఏవో పుల్లయ్య

ఏన్కూరు, జూన్4(ఆంధ్రజ్యోతి): ఏపీ నుంచి తెలంగాణలోకి నకిలీ విత్తనాలు రాకుండా ఆంధ్రా సరిహద్దులోని 14 చెక్‌పోస్టులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు జిల్లా వ్యవసాయశాఖ అధికారి ధనసరి పుల్లయ్య తెలిపారు. బుధవారం తిమ్మరావుపేట, ఏన్కూరు, తూతక్కలింగన్నపేట గ్రామాల్లో విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతువేదికలో ఏఈవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ సరిహద్దు చెక్‌పోస్టుల్లో పోలీసులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. నకిలీ విత్తనాల నివారణకు జిల్లాలో 21 మండలాల్లో టాస్క్‌ఫోర్సు టీంలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలో 6.15లక్షల విత్తనాలు గాను 5.80లక్షల విత్తనాలున్నాయని తెలిపారు. రైతులు తొందరపడి విత్తనాలు విత్తుకోవద్దని తెలిపారు. భూమిలో తేమశాతం 60-70 ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలనిసూచించారు. ఈకార్యక్రమంలో ఏడీఏ కరుణశ్రీ, ఏవో నరసింహారావు, ఏఈవోలు లహరి, బాలకృష్ణ, శ్రీకాంత్, కమలాకర్, నవ్య, భవ్య తదితరులున్నారు.

యోగా సాధకులకు పోటీలు

తల్లాడ, జూన్4(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా మాసోత్సవాల సందర్భంగా ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక యోగా సాధకులకు పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా హోమియో డాక్టర్ నీలిమ, హెల్త్ సూపర్‌వైజర్ కె.పెద్దపుల్లయ్య, ఇన్‌స్ట్రక్టర్ శ్రీదేవి మాట్లాడారు. ఈకార్యక్రమంలో కొమ్మినేని రామయ్య, బండారు కృష్ణారావు, దగ్గుల నారాయణరెడ్డి, దుగ్గిదేవర అజయ్ కుమార్, బెల్లంకొండ ఆంజనేయులు, సరికొండ శ్రీనివాజరావు, గాదే నరసింహారావు దగ్గుల రజిని, లక్ష్మి, పుష్ప పాల్గొన్నారు.



యోగా పోటీలో పాల్గొన్న సాధకులు

విత్తన దుకాణాల తనిఖీ



రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న అధికారులు

తల్లాడ, జూన్4(ఆంధ్రజ్యోతి): మండలంలోని విత్తనాల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయాధికారి ఎండీ తాజుద్దీన్ ఎస్ఐ వెంకటకృష్ణ తనిఖీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి ఉన్న కంపెనీల విత్తనాలను విక్రయించాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విత్తనాలను విక్రయించాలని విత్తన డీలర్లకు సూచించారు. రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.

ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ మృతికి సంతాపం

ముదిగొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలం చిరుమర్రి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రసాద్(54)బ్రెయిన్ స్ట్రోక్‌తో మంగళవారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతిచెందారు. ప్రసాద్ మృతదేహానికి ఎంఈవో రమణయ్య, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్.రంజాన్, నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సురేష్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు.

సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని

బోనకల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడ నిధులు కేటాయించి, త్వరితగతిన పనులు పూర్తి చేయించి నీళ్లందించేలా చూడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని రావినూతల గ్రామంలో బుధవారం జరిగిన డివిజన్ రైతు సందస్సులో ఆయన మాట్లాడుతూ విత్తనాల తయారీ బహుళ జాతి సంస్థల చేతిలోకి వెళ్లడం వలన రైతులు తీవ్ర నష్టపోతున్నారని వాపోయారు. దేశ సంపదను మోదీ కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. స్వామినాథన్ సిఫారుసులు అమలు చేస్తేనే వ్యవసాయ రంగం లాభసాటిగా మారుతుందని తెలిపారు. అనంతరం ఆ సంఘ నూతన డివిజన్ కార్యదర్శిగా దొండపాటి నాగేశ్వరావు, అధ్యక్షుడిగా పాపినేని రాంనర్సయ్యలతో పాటు మరో 18మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు, మాదినేని రమేష్, పొన్నం వెంకటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, చింతలచెర్వు కోటేశ్వరరావు, మడిపల్లి గోపాలరావు, కిలారు సురేష్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

మొక్కల పెంపకంతోనే పచ్చదనం

బోనకల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మొక్కల పెంపకంతోనే పచ్చదనం పెంపొందుతుందని కాంగ్రెస్ నాయకుడు బీపీ నాయక్ తెలిపారు. బోనకల్‌లో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా క్రై స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకానికి నడుం బిగించాలని కోరారు. ఆరోగ్యకరమైన సమాజానికి పచ్చదనం ప్రాముఖ్యతను అందరికి తెలియ పరిచేలా ముందుకు సాగుతున్న క్రై సంస్థను అభినందించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరికి అందజేశారు.



వినతిపత్రం అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

రసాయనాలు తగ్గించి నేలతల్లిని కాపాడండి



సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

కొణిజర్ల, జూన్4(ఆంధ్రజ్యోతి): రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని వైరా కృషి విజ్ఞానకేంద్రం కోఆర్డీనేటర్ డా. రవికుమార్ రైతులను కోరారు. మండలంలోని తనికెళ్ల గ్రామంలో గల రైతువేదిక నందు బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ రవికుమార్ మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే రసాయనాలను వినియోగించాలని అన్నారు. ఉద్యానవన శాస్త్రవేత్త చైతన్య మాట్లాడుతూ సాగునీటిని ఆదా చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త ఫణిశ్రీ మాట్లాడుతూ పంట మార్పిడి విధానాన్ని రైతులు అవలంబించుకోవాలని వివరించారు. అనంతరం జిల్లా రైతుసంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పంట వైవిధ్యకరణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఏడీఏ కరుణశ్రీ, ఉద్యానవనశాఖాధికారి వేణు, ఏవో బాలాజీ, గోద్రెజ్ ఆయిల్‌పామ్ సిబ్బంది విశ్వ, ఏఈవోలు సరిత, హర్షవర్ధన్, ఆఫ్రిన్, కుమార్‌రాజు తదితరులున్నారు.

సత్తుపల్లి జూన్4 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలోని రైతువేదికలో బుధవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాంప్రసాద్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులను సమతుల్యంగా వాడాలని సూచించారు. శాస్త్రవేత్త డాక్టర రమేష్ మాట్లాడుతూ భూసార పరీక్షలకు మట్టి నమూనాను ఏ విధంగా సేకరించాలి, ఏ పోషకాలను పంటలకు ఏం మోతాదులో ఏ విధంగా వాడాలి వివరించారు. కాకర్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు సర్వేశ్వరరావు, పశువైద్యుడు శశిదీప్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఏఈఓ అనూషా, ఏపీఐ అగ్రోఫౌండేషన్ చైర్మన్ ఎం సాయికిరణ్‌తో రైతులు పాల్గొన్నారు.



కాకర్లపల్లిలో హాజరైన రైతులు, అధికారులు

మిషన్ భగీరథ నీళ్లు రాక అవస్థలు

- 20 రోజులుగా కొనసాగుతున్న నీటి ఎద్దడి



నీటి కోసం బిందెలతో నిరీక్షిస్తున్న మహిళలు

బోనకల్, జూన్4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో గత 20 రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచి పోవడంతో మహిళలు అవస్థలు పడుతున్నారు. పైపులైన్ లీకు కావడంతో మరమ్మతులు చేయించడానికి నిధుల కొరత ఉందని అధికారులు చెబుతున్నట్లు ప్రజలు పేర్కొన్నారు. కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిచినందున మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేతిపంపులు కూడా లేకపోవడంతో నీటి సమస్యతో వారు పరేషాన్ అవుతున్నారు. దూర ప్రాంతంలో ఉన్న నీటి వనరుల వద్దకు వెళ్లడానికి పడరాని కష్టాలు పడుతున్నారు. గ్రామ పంచాయతీ పాలక వర్గం లేక పోవడంతో తమ సమస్యను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ముదిగొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ముదిగొండ మండలం గోకినపల్లిలో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. రైతుల నుంచి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ఎలా స్వీకరిస్తున్నారని తహసీల్దార్ సునీత ఎల్జిబెత్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ, ఆర్ఐలు వహీదా, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.



గోపాలపేటలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రగౌడ్

తల్లాడ, జూన్4(ఆంధ్రజ్యోతి): భూ భారతితో భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని కల్లూరు ఆర్డీవో రాజేంద్రగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని గోపాలపేట గ్రామంలో భూ భారతి గ్రామసభలో ఆయన పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. గ్రామసభలో భూసమస్యలపై 91 దరఖాస్తులు అందాయి. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వి.సురేష్‌కుమార్, ఎంఆర్ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు, జూన్4(ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని ఆర్డీవో రాజేందర్‌గౌడ్ అన్నారు బుధవారం మండలంలోని జన్నారం ఎస్టీకాలనీ, గార్లోడ్డు గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులలతో ఆర్డీవో పరిశీలించారు. రెండో రోజు 328 దరఖాస్తులు అధికారులుకు అందాయి. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, డీటీ కిరణ్, ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు

కారేపల్లి, జూన్4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం ద్వారానే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ సంపత్‌కుమార్, డీప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని విశ్వనాధపల్లి, కోమట్లగూడెం రెవిన్యూపంచాయతీలలో జరిగిన భూ భారతి రెవిన్యూ సదస్సులలో పాల్గొని ప్రసగించారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహరావు, సీనియర్ అసిస్టెంట్ పాషా సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, జూన్4(ఆంధ్రజ్యోతి): మండలంలోని జమలాపురం, వెంకటాపురం గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మొలుగుమాడు గ్రామంలో రైతుల నుంచి 14 దరఖాస్తులు రాగా, జమలాపురంలో 39, వెంకటాపురంలో 64 దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ మన్నె ఉషాశారద తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి